నేటి నిజం
తెలుగు దినపత్రిక
website2:www.netinijam.com2 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 E-mail : netinijam93@gmail.com
హైదరాబాద్ శనివారం 5-4-2025 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93· Postal No. HQ/SD/258/2024-2026 సంపుటి :31 సంచిక:192 పేజీలు:6 వెల: రూ.1/-

**నేటి కందం- నేటికి అందం**

పండు ముసలి గాంధీజీ
దండిగ లవణమును జేయ తలపెట్టి వెసన్
దండికి వచ్చిన దినమును
పండుగవలె జరుపవలయు భక్తాళి మొగిన్ !!

(5-4-1930 గాంధీజీ ఉ ప్పును తయారు చేయడానికి దండి చేరుకున్న రోజు)



-రాధశ్రీ
సెల్:9494481210

**చురక**

వక్పు బిల్లుపైన తీవ్ర
వాదన ప్రతివాదనలు
ఐక్యతను కోరుకునే
అందరకివి వేధనలు
సమస్యలో రాజకీయ
చొరబాటే పెద్ద తప్పు
సంస్కృతి భిన్నత్వం
సయోధ్యకిది ముప్పు



-వేల్పుల నారాయణ
9440433475

# రిజర్వేషన్ బిల్లులను రాజ్యాంగ 9వ షెడ్యూల్‌లో చేర్చాలి

## కుల జనగణన, ఓబీసీ రిజర్వేషన్లు, మరియు రాజ్యాంగ పరిరక్షణలపై జాతీయ సంభాషణ



న్యూ ఢిల్లీ, ఏప్రిల్ 4(ఎక్స్ ప్రెస్ న్యూస్) 2025: కుల జనగణన, ఓబీసీ రిజర్వేషన్లు, మరియు రాజ్యాంగ పరిరక్షణలు: సామాజిక న్యాయాన్ని లోతుగా అభివృద్ధి చేసేందుకు చర్యా ప్రణాళిక అనే అంశంపై జాతీయ స్థాయిలో సంభాషణ నేడు న్యూఢిల్లీలోని కాన్స్టిట్యూషన్ క్లబ్ ఆఫ్ ఇండియాలో నిర్వహించబడింది. బీహార్ మరియు తెలంగాణలో కుల సర్వేలు, బీసీల రిజర్వేషన్ల పొడిగింపు నేపథ్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి దేశవ్యాప్తంగా ఉన్న విద్యార్థులు, పండితులు, మరియు రాజకీయ నాయకులు హాజరయ్యారు. ఈ సమావేశాన్ని ఆల్ ఇండియా ఓబీసీ స్టూడెంట్స్ అసోసియేషన్ (ఎమోఃఅూం), బీసీ ఇంటెలెక్చువల్ ఫోరం, ఛాత్ర ఆర్జేడీ, స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ద్రవిడియన్స్ (ూఈఆ), మరియు రిజర్వేషన్ క్లబ్-ఏఔజ సంయుక్తంగా నిర్వహించాయి. మాజీ మంత్రి మరియు బీసీ నాయకుడు శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, బీసీలు రాజకీయ శక్తిని ఆక్రమించి, సామాజిక న్యాయాన్ని సాధించడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రాజ్యసభ ఎంపీ పి. విల్సన్ మాట్లాడుతూ, బీహార్ మరియు తెలంగాణ రిజర్వేషన్ బిల్లులను రాజ్యాంగ 9వ షెడ్యూల్‌లో చేర్చేలా అన్ని రాజకీయ పక్షాలు మరియు ఓబీసీ సంఘాలు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

తమిళనాడు మాదిరిగా ఈ బిల్లులను రాజ్యాంగ పరిరక్షణల కింద చేర్చడం ఓబీసీల హక్కులను న్యాయపరమైన సవాళ్ల నుండి రక్షించేందుకు అత్యవసరమని అన్నారు. తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, తెలంగాణ రిజర్వేషన్ బిల్లును 9వ షెడ్యూల్‌లో చేర్చేందుకు బీసీ సంఘాలు మరియు మనసుకలిసిన సంస్థలు ఐక్యంగా ముందుకు రావాలని కోరారు. నరేంద్ర మోడీ ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి రిజర్వేషన్ల సంరక్షణ మరియు విస్తరణ కోసం బలమైన ఉద్యమాన్ని నిర్మించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రొఫెసర్ సురజ్ మండల్ మరియు ప్రొఫెసర్ రతన్ లాల్ విద్యార్థుల కార్యాచరణ సామర్థ్యం సామాజిక న్యాయ ఉద్యమాల విజయానికి కీలకమైనదని అభిప్రాయపడ్డారు. విద్యార్థి ఉద్యమాలు చరిత్రలో అనేక సామాజిక మార్పులను తీసుకువచ్చాయని, భవిష్యత్తులో కూడా ఈ పోరాటాలు కొనసాగాలని సూచించారు. మాజీ ఐఏఎస్ అధికారి చిరంజీవులు మాట్లాడుతూ, సామాజిక న్యాయాన్ని బలోపేతం చేయడంలో మేధావుల పాత్ర అత్యంత ప్రాముఖ్యమైనదని చెప్పారు. పండితులు, పాలకులు, మరియు విద్యార్థులు ఓబీసీల రాజ్యాంగ హక్కుల పరిరక్షణలో సమగ్రంగా పాలుపంచుకోవాలని సూచించారు. ఆల్ ఇండియా ఓబీసీ స్టూడెంట్స్ అసోసియేషన్ (ఎమోఃఅూం) జాతీయ సలహాదారు అల్లా రామకృష్ణ మాట్లాడుతూ, విద్యార్థి సంఘాల ఐక్యత ఓబీసీల ఉద్యమాన్ని మరింత బలపరిచేలా చేయాలని పిలుపునిచ్చారు. ఎమోఃఅూం జాతీయ అధ్యక్షుడు జి. కిరణ్ కుమార్ మాట్లాడుతూ, జాతీయ స్థాయిలో కుల జనగణన కోసం నిరసనలు, కార్యక్రమాలు నిర్వహించేందుకు ఎమోఃఅూం ప్రణాళిక సిద్ధం చేసిందని, అలాగే విద్య, ఉద్యోగాల్లో ఓబీసీలకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు అందించాలంటూ కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచనున్నట్లు ప్రకటించా

# 42 % బీసీ రిజర్వేషన్లను రాజకీయం చేయకండి

-డైవర్షన్ పాలిటిక్స్ లో భాగంగానే ఢిల్లీలో బీసీల సభ
-గవర్నర్ ఆమోదం పొంది 42% రిజర్వేషన్లతో నోటిఫికేషన్ వెల్లడించేంతవరకు ప్రభుత్వాన్ని నమ్మేదే లేదు
-స్థానిక సంస్థల్లో 42 % రిజర్వేషన్ల అమలుకు పరిపూర్ణ ప్రయత్నాలు చేయకుండానే ఢిల్లీలో ధర్నాలు ఎందుకు
-కామారెడ్డి డిక్లరేషన్ సంపూర్ణంగా అమలు చేసే వరకు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటాం
-రాష్ట్ర ప్రభుత్వం తమ కర్తవ్యాన్ని సంపూర్ణంగా నిర్వహిస్తే కేంద్రంతో స్వచ్ఛందంగా కొట్లాడుతాం
-త్వరలోనే తదుపరి కార్యాచరణ ప్రకటన
-బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసు సురేశ్




హైదరాబాద్ ఏప్రిల్ 4 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ లో పేర్కొన్న విధంగా విద్య,ఉద్యోగ,రాజకీయాల్లో, ప్రభుత్వ కాంట్రాక్టుల్లో, పార్టీపరమైన అవకాశాలలో, 42 % రిజర్వేషన్లను ఇస్తామన్న హామీని దాటవేసే దిశగా కొనసాగుతూ,ఈ అంశాన్ని తమ రాజకీయ ప్రయోజనాల కోసం ఆయుధంగా వాడుకోవడాన్ని తీవ్రంగా తప్పుపడుతున్నామని బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేశ్ పేర్కొన్నారు. బీసీ రాజ్యాధికార సమితి గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షురాలు బండారు పద్మావతి ఆధ్వర్యంలో జరిగిన బీసీ మేధావుల , విద్యావంతుల, ఉద్యమకారుల సమావేశంలో దాసు సురేశ్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. బీసీ హక్కుల స్థాపన కోసం పాటుపడుతున్న నాయకులు, మేధావులు,క్షేత్రస్థాయి కార్యకర్తల సమక్షంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్లను అమలు చేసే అంశంపై ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. తెలంగాణ ప్రభుత్వం 42 % రిజర్వేషన్ల అమలుకు ప్రయత్నాలు ముమ్మరం చేయకుండానే, అసెంబ్లీలో ఆమోదం పొందిన బీసీ బిల్లులకు గవర్నర్ ఆమోదం పొందకుండానే, 42 % రిజర్వేషన్లను పెంచుతూ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయకుండానే ఢిల్లీలో ధర్నాలను చేస్తుండటం ప్రభుత్వ నిబద్ధతను శంఖించేలా ఉందన్నారు. డైవర్షన్ పాలిటిక్స్ లో భాగంగానే తెలంగాణ ప్రభుత్వం అమలు చేయాల్సిన 42 శాతం రిజర్వేషన్లను తుంగలో తొక్కి, కేంద్రంపై దుమ్మెత్తటం ఏ మేరకు సమంజసమని తెలిపారు. 5 సంవత్సరాలు బీసీలకు లక్ష కోట్ల బడ్జెట్ కేటాయిస్తామన్న కాంగ్రెస్ హామీ, ఇప్పటివరకు కేవలం 20 వేల కోట్లని ప్రతిపాదించి, కనీసం ఐదు కోట్లు కూడా ఖర్చు చేయలేని దయనీయ స్థితిలో ప్రభుత్వం కూరుకుపోయిందన్నారు. 42% రిజర్వేషన్లను బీసీలకు ఇస్తామన్న హామీని అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కానీ, పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా కానీ,మంత్రివర్గ కూర్పులో గాని,ఎమ్మెల్సీ సీట్ల కేటాయింపులో గాని, కార్పొరేషన్ల చైర్మన్ నియామకంలో గాని,సి ఎం ఓ నియామకాల్లో గాని ఎక్కడా కనుచూపుమేరకు సైతం కనిపించక పోవడం కాంగ్రెస్ పార్టీ ద్వంద్వ నీతిని చెప్పకనే చెబుతుందని దుయ్యబట్టారు. ఈ ప్రభుత్వంలో బీసీలకు ఎటువంటి ప్రాధాన్యత లేదని కేవలం 42 % బీసీ రిజర్వేషన్ల ప్రచారంతోనే కాలాన్ని వెల్లబుచ్చుతున్నారని దాసు సురేష్ తీవ్రంగా మండిపడ్డారు. త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణంగా తమ కర్తవ్యాన్ని నిర్వర్తించి 42 % రిజర్వేషన్లు అమలును ఎన్నికల నోటిఫికేషన్ లో ప్రకటిస్తే అందుకు అవసరమైన అమలు విషయంలో ఇబ్బందులు ఎదురైతే కేంద్రాన్ని నిలదీయటానికి తాము సైతం అప్పుడు కలిసి వస్తాం అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోఅన్ని రాజకీయ పార్టీలను, సామాజిక ఉద్యమ సంఘాలను, కుల సంఘాలను, సరిగ్గా సమన్వయం చేయకుండానే అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకువెళ్తామని ముఖ్యమంత్రి చేసిన అబద్ధపు ప్రచారాన్ని ప్రజలు నమ్మడం లేదన్నారు.. జరుగుతున్న పరిణామాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లే విధంగా త్వరలోనే తమ తదుపరి కార్యాచరణను ప్రకటిస్తాం అన్నారు. ఈ సమావేశంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం, జాతీయ ప్రధాన కార్యదర్శి కోల జనార్దన్ గౌడ్ , ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం, నిరుద్యోగ బీసీ జేఏసీ చైర్మన్ నీలం వెంకటేష్, బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర కార్యదర్శులు ముంజాల రాజేందర్ గౌడ్, పెదకాసు కుమారస్వామి యాదవ్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వీరేందర్ గౌడ్, టీడీపీ పార్టీ ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు మంద వెంకటస్వామి, బీసీ రాజ్యాధికార సమితి గ్రేటర్ హైదరాబాద్ నాయకులు తాళ్ళ భాగ్యలక్ష్మి, రామగిరి ప్రకాష్, శారదా, రవి తదితరులు పాల్గొన్నారు..

# రేషన్‌కార్డు దరఖాస్తుల క్షేత్రస్థాయి పరిశీలన

ఖమ్మం, ఏప్రిల్, 4: ప్రజా పాలన కార్యక్రమంలో కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న కుటుంబాలను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. దీంతో శుక్రవారం బోనకల్లు మండల వ్యాప్తంగా 22 గ్రామాల్లో రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా తాసీల్దార్ అనిశెట్టి పున్నం చందర్ మాట్లాడుతూ.. ఇటీవల జరిగిన ప్రజా పాలన కార్యక్రమంలో అర్హులు కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకోవడం జరిగిందన్నారు.

ఈ దరఖాస్తులను గ్రామాల వారీగా రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు, సిబ్బంది క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నట్లు తెలిపారు. మండల వ్యాప్తంగా 2,988 మంది కుటుంబాలు రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్నట్లు చెప్పారు. వారి వివరాలను స్వయంగా పరిశీలించి సంబంధిత ఆధారాలను తీసుకుని మొబైల్ యాప్ లో నమోదు చేసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు నవీన్, మైతిలి, నాగార్జున రెడ్డి, రెవెన్యూ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# కంటైనర్ లారీ, కారు ఢీ.. ఇద్దరు యువతులు మృతి

లక్నో, ఏప్రిల్ 4: కంటైనర్ లారీ, కారు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఇద్దరు యువతులు మరణించారు. గూగుల్ మ్యాప్ పొరపాటు వల్ల ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసులు భావిస్తున్నారు. హర్యానాలోని రోహ్‌తక్‌కు చెందిన నలుగురు స్నేహితులైన శివాని, సిమ్రాన్, రాహుల్, సంజు కలిసి కారులో ప్రయాణించారు. నీమ్ కరోలి బాబా ఆశ్రమాన్ని సందర్శించారు. ఆ తర్వాత నైనిటాల్ నుంచి తిరుగు ప్రయాణమయ్యారు. మంగళవారం రాత్రి వేళ ఢిల్లీ-లక్నో హైవేపై సిమ్మెంట్ పైపుల లోడ్‌తో వెళ్తున్న కంటైనర్ లారీని వారి కారు ఢీకొట్టింది. దీంతో కారు డోర్లు లాక్ అయ్యాయి. దట్టంగా పొగలు అలముకున్నాయి.

కాగా, గమనించిన స్థానికులు కారులో చిక్కుకున్న వారిని రక్షించేందుకు ప్రయత్నించారు. కారు డోర్స్‌ను బ్రేక్ చేశారు. అందులో ఉన్న నలుగురిని బయటకు తీశారు. అయితే యువతులైన శివాని, సిమ్రాన్ సహాయం కోసం ఎదురు చూస్తూ ఈ ప్రమాదంలో మరణించారు. మరో ఇద్దరిని హాస్పిటల్‌కు తరలించి చికిత్స అందిస్తున్నారు.

మరోవైపు కారు డ్రైవ్ చేస్తున్న వ్యక్తి మొబైల్ ఫోన్‌లో గూగుల్ మ్యాప్‌ను ఫాలో అవుతున్నట్లు తెలిసిందని పోలీస్ అధికారి తెలిపారు. దీంతో గూగుల్ మ్యాప్ పొరపాటు వల్ల ఆ కారు బైపాస్ నుంచి బయటకు వచ్చేటప్పుడు తప్పుగా మలుపు తిరుగడంతో ఈ ప్రమాదం జరిగిందని చెప్పారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

# రాసుకుంటే రామకోటి.. చెప్పుకుంటూ పోతే రామాయణం అంత..

- ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్

హైదరాబాద్ ఏప్రిల్ 4 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );రాసుకుంటే రామకోటి.. చెప్పుకుంటూ పోతే రామాయణం అంత..పదేళ్లలోబీ ఆర్ ఎస్ చేసిన అరాచకం అంత ఇంత కాదు.. ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్ విమర్శించారు. మూడేళ్ల తర్వాత మేమే అధికారం లోకి వస్తామని కేటీఆర్ కలలు కంటున్నారు మూడేళ్లు కాదు.. పదమూడు ఏళ్ళు అయిన అధికారంలోకి రారన్నారు. రాష్ట్ర ఖజానా ను దోచుకొని దాచుకొని ఫాం హౌస్ ప్యాలెస్ లు కట్టుకున్నారు. కేటీఆర్ అబద్ధాలను పదేపదే చెప్పి నిజాలుగా నమ్మించే దుర్మార్గమైన ప్రయత్నం చేస్తుందని, బీ ఆర్ ఎస్ ను భారతీయ జనతా రాష్ట్ర సమితిగా మార్చుకోండి. బీజేపీ, బీ ఆర్ ఎస్ రెండు ఒకే స్క్రిప్ట్ ఫాలో అవుతున్నాయి. బీజేపీ, బీ ఆర్ ఎస్ లు తలకిందులు తపస్సు చేసిన తెలంగాణ ప్రజలు మిమ్మల్ని నమ్మరన్నారు. సన్న బియ్యం పథకం అమలు చేస్తే బీజేపీ, బీ ఆర్ ఎస్ లకు కడుపుమంట మొదలైంది. లోపాయికారీ గా కలసి పని చేయడం కాదు.. ఎన్నికల్లో బీజేపీ, బీ ఆర్ ఎస్ కలసి పోటీ చేయండి. లేదంటే బీ ఆర్ ఎస్ నీ బీజేపీలో విలీనం చేసుకోండి.. ప్రభుత్వ పనితీరు తో కేటీఆర్ కళ్లలో రక్తం కారుతుందన్నారు. వేల కోట్ల భూములు ఐఖీ బంధువులకు కట్టబెట్టారు. మీ పదేళ్ళ దుర్మార్గాన్ని,అక్రమాలు తప్పక బయట పెడతాం. ఏ దేళ్ళు విద్యార్థి,నిరుద్యోగులను ఇబ్బందులు పెట్టు.. వారిని మరోసారి పావులుగా వాడుకుంటున్నారు. గన్ పార్క్ అమరవీరుల స్థూపం వద్ద కేటీఆర్ ముక్కు నేలకు రాసి విద్యార్థి,నిరుద్యోగులకు క్షమాపణలు చెప్పాలని సాయి కుమార్ డిమాండ్ చేశారు.

# భద్రాద్రి సీతమ్మకు సిరిసిల్ల చీర

## -బంగారు పట్టు మీద వేసిన హరిప్రసాద్

రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 4 (నేటినిజం ప్రతినిధి): శ్రీరామ నవమి వేడుకలను పురస్కరించుకుని భద్రాద్రిలో నిర్వహించనున్న సీతారాముల కళ్యాణ వేడుకల కోసం సిరిసిల్లకు చెందిన నేత కార్మికుడు బంగారు పట్టు చీరను రూపొందించాడు.

నేత కళాకారుడు వెల్ది హరిప్రసాద్ పది రోజుల పాటు శ్రమించి చేనేత మగ్గంపై బంగారు పట్టు చీరను నేసాడు. వన్ గ్రాం గోల్డ్ ఇరి పట్టు దారంతో ఏమ గజాల చీరను గ్రా.800 బరువులో ఉండేలా తయారు చేశాచీర కొంగులో ఆలయ మూల విరాట్ దేవతామూర్తులు, బార్డర్లో శంకు చక్రతామాలు, హనుమంతుడు, గర్తత్మంతుడు, శ్రీరామ నామాలు ఉన్నాయి. నేడు భద్రాద్రికి వెళ్లి ఈ అరుదైన చీరను ప్రభుత్వం కొనుగోలు చేసి దేవాదాయ శాఖకు అందించాలని సంబంధిత అధికారులను కోరనున్నట్లు హరిప్రసాద్ తెలిపారు.


# సన్నబియ్యం పంపిణీ చారిత్రాత్మకం - దామోదర్ రాజనర్సింహా



మెదక్, ఏప్రిల్ 3: భారతదేశంలో మొట్టమొదటిసారిగా రేషన్ కార్డు దారులకు ఉచితంగా సన్న బియ్యం సరఫరా చేయడం చారిత్రాత్మక నిర్ణయమని రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. మెదక్ జిల్లా పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో నర్సాపూర్ నియోజకవర్గ కేంద్రంలో సాయి కృష్ణ గార్డెన్ లో ఏర్పాటు చేసిన సన్నబియ్యాన్ని స్థానిక శాసన సభ్యురాలు, మాజీ మంత్రి సునీత లక్ష్మారెడ్డితో కలిసి పంపిణీ చేశారు. అనంతరం, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ మెదక్ జిల్లాలో 525 రేషన్ షాపుల ద్వారా 2,13,828 రేషన్ కార్డు దారులకు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా 4430. 496 మెట్రిక్ టన్నుల సన్నబియ్యంను రేషన్ కార్డుదారులకు పంపిణీ చేస్తున్నామన్నారు. దీని ద్వారా 6 లక్షల 96 వేల 43 మంది సభ్యులకు సన్నబియ్యం పంపిణీ ద్వారా లబ్ధి చేకూరుతుందన్నారు. ఆహార భద్రత కార్డులోని ప్రతి ఒక్క కుటుంబ సభ్యులకి 6 కిలోల చొప్పున సన్నబియ్యంను పంపిణీ చేస్తున్నమన్నారు. అలాగే, అంత్యోదయ కార్డు ఒక్కటికి 35 కిలోలు, అన్నపూర్ణ కార్డు ఒక్కంటికి 10 కిలోలు చొప్పున ఉచితంగా సన్నబియ్యం ను పంపిణీ చేయడం జరుగుతుందని మంత్రి దామోదర్ రాజనర్సింహ సందర్భంగా వెల్లడించారు.

అలాగే, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను నర్సాపూర్ నియోజకవర్గ పరిధిలోని 645 మంది లబ్ధిదారులకు 6 కోట్ల 45 లక్షల 74 వేల 820 రూపాయల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్ పర్సన్ చిలుముల సుహాసిని రెడ్డి, జిల్లా కలెక్టర్ రాహుల్, కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆకుల రాజు రెడ్డి రాజిరెడ్డి, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# విద్యార్థినులకు ఉచితంగా సర్వైకల్ క్యాన్సర్ వ్యాక్సినేషన్ ప్రారంభం




హైదరాబాద్, ఏప్రిల్ 4: మహిళల్లో సర్వైకల్ క్యాన్సర్‌ను సమూలంగా నివారించేందుకు రాందేవ్ రావు వైద్యశాల కృషి చేస్తుందని వైద్యశాల నిర్వాహకులు విక్రమ్ దేవ్ రావు, మీరారావులు అన్నారు. ఇవాళ కూకట్‌పల్లిలోని రాందేవ్ రావ్ వైద్యశాల, కార్నర్ స్టోన్ సాఫ్ట్‌వేర్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో రిక్షా పుల్లర్స్ కాలనీలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 200 మంది విద్యార్థినిలకు ఉచితంగా సర్వైకల్ క్యాన్సర్ వ్యాక్సినేషన్ చేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నేటి బాలికలను ఆరోగ్యవంతంగా పెంచితే భవిష్యత్ తరాలు, సమాజం ఆరోగ్యవంతంగా ఉంటుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థినులకు సర్వైకల్ క్యాన్సర్ నివారణ కోసం సాఫ్ట్‌వేర్ సంస్థ రూ. 24 లక్షలను విరాళంగా అందజేయడం అభినందనీయం అన్నారు.

రాందేవ్ రావ్ వైద్యశాల ఆధ్వర్యంలో తక్కువ ఖర్చుతో సర్వైకల్ క్యాన్సర్ నివారణకు వ్యాక్సినేషన్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, సమాజంలో సర్వైకల్ క్యాన్సర్‌ను నివారించేందుకు కృషి చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో వైద్యశాల మెడికల్ డైరెక్టర్ కమలాకర్, ఛాయాదేవి, ప్రశాంత్ రెడ్డి అపర్ణ రావు, సంస్థ నిర్వాహకులు అభిషేక్ గుప్త, తనికెళ్ళ కిరణ్, భార్గవి, నిశిల్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నేతకు గుండె పోటు.. సీపీఆర్ చేసిన తెల్లం వెంకటరావు !!

భద్రాచలం, ఏప్రిల్ 4 కాంగ్రెస్ ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు ఈరోజు (శుక్రవారం) ఓ బహిరంగ సభలో గుండేపోటుకు గురైన తోటి కాంగ్రెస్ నేతకు సీపీఆర్ చేసి ప్రాణాలను కాపాడారు.

తెలంగాణ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి ఎమ్మెల్యే వెంకటరావు భద్రాచలం పర్యటనలో ఉండగా, వారితో పాటు వస్తున్న కాంగ్రెస్ నాయకుడు సుధాకర్ గుండెపోటుతో అకస్మాత్తుగా కుప్పకూలిపోయారు.

వెంటనే స్పందించిన ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు సుధాకర్ కు వెంటనే సీపీఆర్ చేసి, విజయవంతంగా ఆయనను బ్రతికించారు. సుధాకర్ స్పృహలోకి వచ్చిన తర్వాత, తదుపరి చికిత్స కోసం సమీపంలోని ఆసుపత్రికి తరలించారు.



# జీవనోపాధి, జీవ వైవిధ్య నెలవులు సప్త సముద్రాలు

## (05 ఏప్రిల్ "జాతీయ సముద్ర దినోత్సవం" సందర్భంగా)

భారత దేశ నలుమూల 7,517 కిమీ విస్తీర్ణంతో సముద్ర తీరం ఉన్నది. మానవ, వస్తు రవాణా రంగంలో ప్రధాన భూమిక నిర్వహిస్తున్న సముద్రాల ద్వారా ఇతర దేశాలతో సంబంధాలు కూడా నెలకొంటున్నాయి. సముద్ర ఆధార పరిశ్రమలు, ఓడ రేవులు, సముద్ర భద్రత, పర్యావరణ పరిరక్షణ, సముద్ర ఆహారం, సముద్ర ఆధార ప్రజాజీవనాలు లాంటి ప్రయోజనాలను గుర్తించిన పౌర సమాజం ప్రతి ఏట 05 ఏప్రిల్ రోజున "జాతీయ సముద్ర దినోత్సవం" లేదా "నేషనల్ మారిటైమ్ డే"ను పాటించుట 1919 నుంచి ఆనవాయితీగా మారింది. విశ్వవ్యాప్తంగా సముద్ర ఉపరితల ప్రాధాన్యాన్ని గుర్తించి ప్రతి ఏట 25 సెప్టెంబర్‌న "ప్రపంచ సముద్ర దినం" కూడా నిర్వహించుట కొనసాగుతున్నది.

### 2025 జాతీయ సముద్ర దినోత్సవ ఇతివృత్తం:

జాతీయ సముద్ర దినోత్సవం–2025 ఇతివృత్తంగా "మన సముద్రం, మన బాధ్యత, మన అవకాశాలు" అనే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహించడం జరుగుతున్నది. నేడు ప్రపంచవ్యాప్తంగా దాదాపు 80 శాతం వరకు సరుకులు, మానవ రవాణా సముద్ర ఉపరితలం మీదుగానే జరుగుతూ దేశాల ఆర్థికాభివృద్ధికి ఊతం ఇస్తున్నాయి. సముద్ర రంగం మిలియన్ల ఉద్యోగాలకు నెలవుగా మారింది. మిలియన్ల కుటుంబాలు సముద్ర ఆహారమే తమ జీవనోపాధిగా బతుకులు కొనసాగిస్తూ ఉన్నారు. సముద్రాలు భూగోళ వాతావరణ సానుకూల మార్పులకు దోహదపడుతున్నారు. ప్రతికూల వాతావరణ మార్పులను తగ్గించడంలో కూడా సముద్రాలు దోహదపడుతున్నాయి.

### జాతీయ సముద్ర దినోత్సవ చరిత్ర, ప్రాముఖ్యత:

05 ఏప్రిల్ 1919న ఎస్. ఎస్. లాయల్టీ చొరవతో ముంబాయి నుంచి లండన్ వరకు నౌకాయానం చేస్తూ చరిత్ర సృష్టించగా, ఆ చారిత్రక సముద్రయానానికి గుర్తుగా జాతీయ సముద్ర దినోత్సవాన్ని ప్రారంభించగా, 05 ఏప్రిల్ 1964 నుంచి భారత ప్రభుత్వం కూడా అధికారికంగా నిర్వహించడం జరుగుతోంది. భారత దేశంలో 13 ప్రధాన ఓడరేవులు, 200 సాధారణ ఓడ రేవులు ద్వారా సాలీనా 1,200 మిలియన్ టన్నుల సరుకుల రవాణా జరుగుతూ, 5 శాతం భారత జిడిపీ సాధిస్తూ, దాదాపు 690 బిలియన్ డాలర్ల విదేశీ మారక ద్రవ్యం లభిస్తున్నది. నేడు సముద్ర ఆధార రంగాల్లో 14 మిలియన్లకు పైగా ఉద్యోగులు సేవలు అందించడం జరుగుతున్నది.

జాతీయ సముద్ర దినం సందర్భంగా సముద్ర రంగం పట్ల అవగాహన కల్పించడం, యువతను సముద్ర రంగ ఉద్యోగాల వైపు ఆకర్షించడం, సుస్థిర షిప్పింగ్ నెలకొల్పడం, సముద్రయానా చేస్తున్న ఉత్సాహవంతులైన నావికులను గుర్తించడం, భారత సముద్ర రంగాన్ని పటిష్ట పర్చుకోవడం, విద్యాలయాల్లో సముద్ర రంగ అంశాల పట్ల పోటీలు నిర్వహించడం లాంటి కార్యక్రమాలను నిర్వహించడం కొనసాగుతున్నది. సముద్ర ఉపరితల ప్రాధాన్యాల ఆధారంగా ఐరాస సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు–30కి చెందిన సముద్ర గర్భంలో జీవనం, వాతావరణ మార్పుల చర్యలు, పరిశ్రమలు/ నూతన ఆవిష్కరణలు/మౌలికవనరులు, అంతర్జాతీయ భాగస్వామ్యం లాంటివని కూడా సాధించుట సుసాధ్యం అవుతున్నది.



–డా॥బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

# డా॥ బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు

## –జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

సంగారెడ్డి ఏప్రిల్ 04 (నేటి నిజం ప్రతినిధి) సంగారెడ్డి పట్టణంలో డాక్టర్ కలెక్టర్ వల్లూరు క్రాంతి ఒక ప్రకటన లో తెలిపారు.



బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతిని ఘనంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా డా॥ బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకుని శనివారం 05-04-2025 న విగ్రహ పూలమాలలు వేసి ఘనంగా జరిపేలా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

ఈ కార్యక్రమం సంగారెడ్డి పట్టణంలోని ఆర్ అండ్ బి కార్యాలయం పక్కన ఉన్న డా. బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద నిర్వహించ నున్నట్లు తెలిపారు .

ఈ కార్యక్రమాన్ని ప్రజలందరూ విజయవంతం చేయాలని కోరారు. డా. బాబు జగ్జీవన్ రామ్ సేవలు, సమాజానికి చేసిన త్యాగాలు ప్రతి ఒక్కరికి ప్రేరణగా నిలుస్తాయని ఆమె పేర్కొన్నారు.

ఈ జయంతి వేడుకల ద్వారా యువతలో సామాజిక న్యాయం, సమానత్వం పట్ల అవగాహన పెంచాలని అన్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు, వివిధ సంఘాల నాయకులు, యువకులు, సామాన్య ప్రజలు ఈ కార్యక్రమానికి హాజరై డా. బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలని విజయవంతం చేయాలన్నారు.

పుష్పాంజలి కార్యక్రమంతో పాటు, సాంస్కృతిక కార్యక్రమాలు, బాబూ జీవిత విశేషాలను వివరించే ఉపన్యాసాలు కూడా నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ జయంతి వేడుకలు ప్రజల ఐక్యతను ప్రతిబింబించేలా, ఆయన ఆత్మీయంగా ఆవిష్కరించిన విలువలను కొనసాగించేలా జరుపుకుందామని పేర్కొన్నారు.

# 5వ, 6వ షెడ్యూలు ప్రాంతాల్లో గనుల తవ్వకాల కోసం లీజుల జారీ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 4:దేశంలోని 5, 6వ షెడ్యూలు ప్రాంతాలలో భాగంగా ఉన్న రాష్ట్రాల్లో ప్రధాన ఖనిజాలకు సంబంధించి గని తవ్వకం పనుల మొత్తం సంఖ్యను ఆయా రాష్ట్రాల వారీగా, మొత్తం విస్తీర్ణం ఎంత, ప్రస్తుతం తవ్వకం కార్యకలాపాలు కొనసాగుతున్న గనుల సంఖ్యల వివరాలను అనుబంధం ఎ లో పేర్కొన్నారు. గనులు, ఖనిజాల (అభివృద్ధి, నియంత్రణ) (ఎంఎండీఆర్) చట్టం–1957 తోపాటు దానిలో భాగంగా ప్రస్తావించిన నియమాల ప్రకారం, రాష్ట్ర ప్రభుత్వాలు తమ తమ అధికార పరిధుల్లో నెలకొన్న ఖనిజాలకు గాను ఖనిజ రాయితీలను ఇవ్వడంతోపాటు ఆదాయాన్ని వసూలు చేసుకొనే అధికారాన్ని కూడా కలిగి ఉన్నాయి. గని తవ్వకం లీజుల నుంచి వచ్చే ఆదాయం రాష్ట్ర ప్రభుత్వాలకే దక్కుతుంది. నిరాశ్రయులైన ప్రజల పునరావాసం అంశం రాష్ట్ర ప్రభుత్వాల పరిధిలోకి వస్తుంది.

గత అయిదు సంవత్సరాల్లో (2020–21 మొదలు) మధ్య ప్రదేశ్ రాష్ట్రంలో మొత్తం 107 హెక్టార్ల విస్తీర్ణానికి గాను షెడ్యూల్డు ప్రాంతాల్లో 7 లీజులను మంజూరు చేశారు. గుజరాత్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్ ల విషయంలో, షెడ్యూల్డు ప్రాంతాల్లో గత 5 సంవత్సరాల్లో గనుల తవ్వకానికి సంబంధించిన లీజు మంజూరు చేయలేదు. మధ్య ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నుంచి అందుకొన్న సమాచారం ప్రకారం... పైన ప్రస్తావించిన 7 లీజులను అవసరమైన అన్ని పరిమితులను పొందిన తరువాత మంజూరు చేశారు. అనుబంధం

ఎల తవ్వకానికి లీజుల జారీ'కి సంబంధించి నక్షత్రం గుర్తు లేని ప్రశ్న సంఖ్య 5224 కు లోక్‌సభలో ఇచ్చిన సమాధానంలోని 'ఎ', 'బి' భాగాలకు అనుబంధమిది..:

దేశంలో 5వ, 6వ షెడ్యూలు ప్రాంతాలలో భాగంగా ప్రధాన ఖనిజాల తవ్వకం లీజులు... రాష్ట్రాల వారీ మొత్తం సంఖ్య (ఇందులో మొత్తం ప్రాంతాన్ని, కార్యకలాపాలు కొనసాగుతున్న గనుల సంఖ్యను కూడా చూడవచ్చు)

ఈ సమాచారాన్ని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి శ్రీ జి.కిషన్ రెడ్డి ఈ రోజు లోక్‌సభలో లిఖితపూర్వకంగా ఇచ్చిన సమాధానంలో తెలిపారు.

# తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలి

## –ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

సంగారెడ్డి ఏప్రిల్ 04 (నేటి నిజం ప్రతినిధి) సంగారెడ్డి నియోజకవర్గంలోని సంగారెడ్డి పట్టణం సదాశివపేట పట్టణాల్లో మరియు తదితర గ్రామాల్లో గత కొన్ని రోజులుగా నీటి సమస్య తీవ్రమైంది. పట్టణంలోని వార్డులకు తాగునీటిని అందక మున్సిపల్ అధికారులు సతమతం అవుతున్నారు.

మిషన్ భగీరథ పైప్ లైన్ లీక్ అవ్వడంతో సమస్య ఏర్పడిందని మున్సిపల్ అధికారులు చెప్తున్నారు..

నీటి సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ . సంబంధిత అధికారులతో ఫోన్ మాట్లాడి నీటి సమస్య లేకుండా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు.



వేసవిని దృష్టిలో ఉంచుకొని నీటి సమస్యలు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

సుదూర ప్రాంతాల గ్రామాలు, తండాల్లో నీటి సమస్యను తీర్చాలని వాటర్ ట్యాంకర్లు ఏర్పాటు చేసి నీటి సమస్యను పరిష్కరించాలని కోరారు.

# గనుల తవ్వకం కోసం అనుమతులు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 4:గనులు–ఖనిజాల నిర్వహణలో వివిధ రాష్ట్రాల ఉత్తమ పద్ధతులపై ఒక సమగ్ర నివేదిక రూపొందింది. ఈ రంగంలో రాష్ట్రాల మధ్య పరస్పర అనుభవ సంగ్రహణతో సంయుక్త కృషిని ప్రోత్సహించడమే కాకుండా గనుల రంగం సర్వతోముఖాభివృద్ధికి ఇది దోహదపడుతుంది. ఈ మేరకు అన్వేషణ సామర్థ్యం మెరుగుదల, నిలకడకు ప్రోత్సాహం, నిబంధనల సరళీకరణ, సామాజిక ప్రయోజనాల పెంపుపై ప్రధానంగా దృష్టి సారిస్తూ ఇందులో సిఫారసులు చేసింది. అంతేకాకుండా గనుల తవ్వకపు అనుమతులు–ఆమోదాల క్రమబద్ధీకరణ, జాతీయ భౌగోళికశాస్త్ర సమాచార నిధితో ఖనిజాన్వేషణ సమాచారం ఏకీకరణ, సాధారణ ఖనిజాల (మైనర్ మినరల్స్)కు స్టార్ రేటింగ్, సాంకేతిక సామర్థ్యం పెంపు దిశగా రాష్ట్ర మైనింగ్–జియాలజీ డైరెక్టరేట్ల బలోపేతం, వేలం వేసిన ఖనిజ గనుల నిర్వహణ, అక్రమ మైనింగ్ నిరోధక నిఘా వ్యవస్థ, సాధారణ ఖనిజాల తవ్వకానికి అనుమతుల వ్యవస్థ ఏర్పాటు, నష్టపూరక అటవీకరణ సౌలభ్యం కోసం భూ నిధి (ల్యాండ్ బ్యాంక్) సృష్టి తదితరాలనూ సిఫారసు చేసింది.

దీనికి అనుగుణంగా కొన్ని ప్రధాన లక్ష్యాలతో సరికొత్త గనుల తవ్వకపు అనుమతుల వ్యవస్థ (ఎంటిఎస్) ఏర్పాటైంది. ఇందులో భాగంగా మైనింగ్ సంబంధిత ప్రక్రియల డిజిటలీకరణ–క్రమబద్ధీకరణ, పారదర్శకత పెంపు, సమాచార నిర్వహణ సౌలభ్యం మెరుగుదల, భాగస్వాముల మధ్య సహకారం పెంపు, భవిష్యత్ సాంకేతిక ప్రగతికి తగిన వ్యవస్థల రూపకల్పన, ఖనిజ వనరుల నిర్వహణ సామర్థ్యం మెరుగుదల వంటి బాధ్యతలను ఇది నిర్వర్తిస్తుంది.

దేశంలోని చిన్న–మధ్య తరహా మైనింగ్ కార్యకలాపాలలో ఉత్తమ పద్ధతుల అనుసరణ వల్ల పోటీతత్వం, కార్యాచరణ సామర్థ్యం ఇనుమడిస్తాయి. అటువంటి విధానాలు నిలకడకు భరోసా ఇవ్వడమే కాకుండా మైనింగ్ రంగం సర్వతోముఖాభివృద్ధికి దోహదం చేస్తాయి.

ఈ సంవత్సరం జనవరిలో 3వ జాతీయ మైనింగ్ మంత్రుల సమావేశం నిర్వహించగా, వివిధ ఖనిజ సమృద్ధ రాష్ట్రాల మంత్రులు, పరిశ్రమ అగ్రగాములు, ఇతర కీలక భాగస్వాములు పాల్గొన్నారు. కీలక ఖనిజాల దీర్ఘకాలిక సరఫరాలో నిలకడకు భరోసా, ఖనిజాన్వేషణ, మైనింగ్, శుద్ధి, రీసైక్లింగ్ సహా అన్ని దశలతో కూడిన జాతీయ కీలక ఖనిజ విలువ వ్యవస్థ బలోపేతం లక్ష్యంగాగల జాతీయ కీలక ఖనిజ కార్యక్రమంపై ఈ సమావేశం ప్రధానంగా దృష్టి కేంద్రీకరించింది. ఈ మేరకు కీలక ఖనిజాన్వేషణ, మైనింగ్, ప్రాసెసింగ్, పరిశోధన–అభివృద్ధి ప్రక్రియలకు ప్రోత్సాహం, వేలం వేసిన గనుల కార్యకలాపాలపై నిశిత పర్యవేక్షణ, జాతీయ భౌగోళికశాస్త్ర సమాచార నిధితో అన్వేషణ సమాచారం ఏకీకరణ, దేశీయ సరఫరా బలోపేతం కోసం విదేశాల నుంచి కీలక ఖనిజాల కొనుగోలు–దిగుమతి వగైరాల దిశగా పరిశ్రమలను ప్రోత్సహించాలని ఈ సదస్సు రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించింది. ఈ సందర్భంగా 8 రాష్ట్రాల పరిధిలోని గ్రాఫైట్, టంగ్‌స్టన్, రేర్ ఎర్త్ ఎలిమెంట్స్, నికెల్ వంటి కీలక ఖనిజాలు సహా వివిధ ఖనిజాల తవ్వకం కోసం 15 ప్రధాన గనుల ఐదో విడత వేలానికి శ్రీకారం చుట్టారు. దేశీయ సరఫరా వ్యవస్థ రూపకల్పన–బలోపేతం సహా కీలక ఖనిజాల రంగంలో స్వయం సమృద్ధిపై భారత్ దీర్ఘకాలిక లక్ష్యసాధనకు దోహదపడటమే ఈ కార్యక్రమాల ధ్యేయం.

కేంద్ర బొగ్గు–గనుల శాఖ మంత్రి శ్రీ జి.కిషన్ రెడ్డి ఇవాళ లోక్‌సభలో ఒక ప్రశ్నపై ఇచ్చిన లిఖితపూర్వక సమాధానంలో ఈ సమాచారం వెల్లడించారు.

# సముద్రంలో గనుల తవ్వకానికి లైసెన్సులు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 4:సముద్ర ప్రాంతాల్లో ఖనిజాన్వేషణకు సంబంధించి "ఆఫ్‌షోర్ ఏరియాస్ మినరల్స్ (డెవలప్‌మెంట్ అండ్ రెగ్యులేషన్) చట్టం–2002"కు అనుగుణంగా 13 ఆఫ్‌షోర్ గనుల తొలిదశ వేలం ప్రక్రియకు కేంద్ర ప్రభుత్వం 28.11. 2024న శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా వీటికి 'కాంపోజిట్ లైసెన్స్'... అంటే– అన్వేషణ లైసెన్స్ సహా ఉత్పాదన లీజు మంజూరు చేసింది. ఈ మేరకు కేరళ తీరంలో 3 గనుల నుంచి నిర్మాణ ఇసుక, గుజరాత్ తీరంలో 3 గనుల నుంచి సున్నపు మట్టి, గ్రేట్ నికోబార్ ద్వీపంలో 7 గనుల నుంచి పాలీమెటాలిక్ నోడ్యూల్స్–క్రస్ట్ వెలికితీత కార్యకలాపాలకు అనుమతి ఇచ్చింది.

అయితే, "ఆఫ్‌షోర్ ఏరియాస్ ఆపరేటింగ్ రైట్ రూల్స్–2024"లోని నిబంధన 5(2) ప్రకారం... ఏదైనా సముద్ర ప్రాంత తవ్వకపు కార్యకలాపాల హక్కు మంజూరుకు ముందు పర్యావరణ–అటవీ–వాతావరణ మార్పు, మత్స్య శాఖ సహా అన్ని భాగస్వామ్య మంత్రిత్వ శాఖలు/ విభాగాలతో ముందస్తు సంప్రదింపులు తప్పనిసరి.

ఈ నేపథ్యంలో పైన పేర్కొన్న గనులకు వేలం ప్రక్రియ ప్రకటనకు ముందు పర్యావరణ– అటవీ– వాతావరణ మార్పు, మత్స్య శాఖ సహా అన్ని భాగస్వామ్య మంత్రిత్వ శాఖలు/విభాగాలతో గనుల మంత్రిత్వ శాఖ ముందస్తు సంప్రదింపులు చేపట్టగా, వాటినుంచి ఎలాంటి అభ్యంతరాలూ వ్యక్తం కాలేదు.

మరోవైపు సముద్ర జీవజాతుల సంరక్షణ దిశగా తీరప్రాంత రాష్ట్రాలు, దీవుల పరిధిలో 130 సముద్ర రక్షిత ప్రాంతాలుసహా 106 తీరప్రాంత, సముద్ర ప్రదేశాలను గుర్తించారు. అటుపైన సముద్ర జాతుల సంరక్షణపై నిశిత పర్యవేక్షణ లక్ష్యంగా కీలక తీరప్రాంత, సముద్ర జీవవైవిధ్య ప్రాంతాలకు ప్రాధాన్యం ఇచ్చారు. ఈ ప్రాంతాలను మినహాయించి ఆఫ్‌షోర్ గనుల ప్రదేశాల జాబితాలను రూపొందించారు.

"ఆఫ్‌షోర్ ఏరియాస్ మినరల్ (ఆక్షన్) రూల్స్–2024" నిర్దేశాల ప్రకారం– కార్యకలాపాల హక్కు అమలుకు ముందుగా ఉత్పత్తి కార్యక్రమాలు చేపట్టడానికి వర్తించే చట్టాల ప్రకారం బిడ్డర్లు అవసరమైన అన్ని అనుమతులు, ఆమోదాలు, లైసెన్సులు, నిరభ్యంతర పత్రాలు వంటివి పొందాల్సి ఉంటుంది.

"ఆఫ్‌షోర్ ఏరియాస్ మినరల్ కన్జర్వేషన్ అండ్ డెవలప్‌మెంట్ రూల్స్–2024'' నిబంధనల ప్రకారం– ఉత్పత్తి ప్రణాళికకు అనుగుణంగా మాత్రమే ఉత్పత్తి కార్యకలాపాలు చేపట్టాల్సి ఉంటుంది. ఇందులో ఇతరత్రా అంశాలతోపాటు పర్యావరణ, సామాజిక–ఆర్థిక ప్రాథమిక సమాచారం, ప్రభావ అంచనా, ఉపశమన చర్యలను సూచించే పర్యావరణ నిర్వహణ ప్రణాళిక అంతర్భాగంగా ఉంటుంది.

అంతేకాకుండా లాభాపేక్ష రహిత, స్వయంప్రతిపత్తి సహిత "ఆఫ్‌షోర్ ఏరియాస్ మినరల్ ట్రస్ట్"ను ఏర్పాటు చేయాలని చట్టంలోని సెక్షన్ '16ఎ' నిర్దేశిస్తోంది. దీని ప్రకారం– ఎస్.ఒ.3246(ఇ) ద్వారా "ఆఫ్‌షోర్ ఏరియాస్ మినరల్ ట్రస్ట్'' 09.08.2024న ఏర్పాటవగా, దీని పాలక మండలితోపాటు కార్యనిర్వాహక కమిటీలో తీరప్రాంత రాష్ట్రాలకూ సభ్యత్వం కల్పించారు.

ఈ ట్రస్టుకు సమకూరే నిధులను నిర్దిష్ట కార్యకలాపాల కోసం వినియోగిస్తారు. ఈ మేరకు ఇతరత్రా అంశాలతోపాటు ఆఫ్‌షోర్ ప్రాంతాల సంబంధిత పరిశోధన, పరిపాలన, అధ్యయనంపై వ్యయాల కోసం వెచ్చిస్తారు. అలాగే ఆఫ్‌షోర్ ప్రాంతాల్లో కార్యలాపాల వల్ల పర్యావరణంపై ప్రతికూల ప్రభావాల తగ్గింపు, ఆయా ప్రాంతాల్లో ఏవైనా విపత్తులు సంభవిస్తే ఉపశమన కార్యకలాపాలు చేపట్టడం సహా అన్వేషణ లేదా ఉత్పత్తి కార్యకలాపాలతో ప్రభావితమయ్యే వ్యక్తుల ఆసక్తులు–ప్రయోజనార్థం ఉపయోగిస్తారు.

కేంద్ర బొగ్గు–గనుల శాఖ మంత్రి శ్రీ జి.కిషన్ రెడ్డి ఇవాళ లోక్‌సభలో ఒక ప్రశ్నపై ఇచ్చిన లిఖితపూర్వక సమాధానంలో ఈ సమాచారం వెల్లడించారు.

# నేడో, రేపో భారీగా ఐఏఎస్ అధికారుల బదిలీలు

అమరావతి, ఏప్రిల్ 4: ఏపీ రాష్ట్రంలో ఒకటి, రెండు రోజుల్లో భారీఎత్తున ఐఏఎస్ అధికారుల బదిలీలు జరగనున్నాయి. దాదాపు 10 మంది కలెక్టర్లకు స్థానచలనం కలిగే అవకాశముంది. అందులో 8 మంది వరకూ కోస్తా జిల్లాల కలెక్టర్లే ఉండనున్నారని, ఉత్తరాంధ్రలోని ఓ జిల్లా, ఉభయ గోదావరి, దక్షిణ కోస్తా జిల్లాల్లోని నలుగురైదుగురు కలెక్టర్లు బదిలీ అవుతారని సమాచారం. వీరితోపాటు క్రియాశీలకంగా వ్యవహరించని, వివాదాస్పదం అవుతున్న కొందరు సీనియర్ అధికారులనూ ప్రభుత్వం బదిలీ చేయనుంది.

# పిఠాపురంలో అభివృద్ధి పండుగ.. నాగబాబు చేతుల మీదుగా పలు ప్రారంభోత్సవాలు

## –నూతన తహసీల్దార్ కార్యాలయాన్ని ప్రారంభించిన నాగబాబు
## –గొల్లప్రోలు తాగునీటి సరఫరా కేంద్రానికి ప్రారంభోత్సవం
## –గొల్లప్రోలులో అన్న క్యాంటీన్ ప్రారంభం

అమరావతి, ఏప్రిల్ 4: పిఠాపురం నియోజకవర్గంలో కోలాహలంగా అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు జరుగుతున్నాయి. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే తాను ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురం నియోజకవర్గంలో మౌలిక వసతుల కల్పనపై ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దృష్టి సారించారు. ఆయన చొరవతో చేపట్టిన పలు అభివృద్ధి పనులు ఇప్పటికే పూర్తయ్యాయి.



ఇక నేడు పిఠాపురం నియోజకవర్గ పర్యటనలో ఉన్న ఎమ్మెల్సీ నాగబాబు పూర్తయిన పనులను ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు. ముందుగా రూ. 28.5 లక్షల సీఎస్ఆర్ నిధులతో నిర్మించిన గొల్లప్రోలు మండల నూతన తహసీల్దార్ కార్యాలయాన్ని శాసన మండలిలో ప్రభుత్వ విప్ పిడుగు హరిప్రసాద్ తో కలసి ప్రారంభించారు. అనంతరం గొల్లప్రోలు హెడ్ వాటర్ వర్క్స్ లో రూ. 65.24 లక్షలతో మంచినీటి సరఫరా కేంద్రంలో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రారంభించారు. పంప్ హౌస్ లో మోటార్ల పని తీరుని పరిశీలించారు. అనంతరం గొల్లప్రోలు పట్టణంలో ఏర్పాటు చేసిన అన్న క్యాంటిన్ ని ప్రారంభించారు. క్యాంటిన్ లో ఏర్పాటు చేసిన మధ్యాహ్న భోజనాన్ని వడ్డించారు.

ఈ కార్యక్రమంలో ఏపీ టిడ్కో ఛైర్మన్ అజయ్ కుమార్, కాకినాడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మన్ తుమ్మల రామస్వామి , కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి , మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు , జనసేన పార్టీ పిఠాపురం నియోజక వర్గం సమన్వయకర్త మర్రెడ్డి శ్రీనివాసరావు , అధికారులు పాల్గొన్నారు.

# అగ్నిప్రమాద ప్రాంతాన్ని పరిశీలించిన చంద్రబాబు



అమరావతి, ఏప్రిల్ 4: ఆంధ్రప్రదేశ్ సచివాలయంలోని రెండవ బ్లాక్‌లో తెల్లవారుజామున జరిగిన అగ్నిప్రమాద ప్రదేశాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు పరిశీలించారు. సీఎస్ విజయానంద్, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, హోంమంత్రి అనిత, జీఏడీ పొలిటికల్ సెక్రటరీ ముఖేష్ కుమార్ మీనాతో కలిసి.. ఘటనా స్థలాన్ని పరిశీలించారు . అగ్నిప్రమాదం ఎలా జరిగిందని, ఏ సమయంలో చోటు చేసుకుందని సీఎం అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమైన ప్రాంతాల్లో ప్రతిచోటా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, తద్వారా ప్రమాదానికి గల కారణాలు తెలుసుకోవడానికి అవకాశం ఉంటుందని అన్నారు. అగ్నిప్రమాదం జరిగిన ప్రదేశానికి ఫోరెన్సిక్ బృందం ఎన్ని గంటలకు వచ్చిందని అడిగారు. ప్రమాదానికి గల కారణాలను తెలుసుకునేందుకు అవసరమైన ఆధారాలను సేకరించింది.. లేనిది అడిగారు. సచివాలయంలో అన్ని చోట్లా భద్రతా ప్రమాణాలన్నీ పాటిస్తున్నారా.. లేదా.. అన్నది ఆడిట్ చేయాలని సూచించారు.

అనంతరం మొదటి బ్లాక్‌లోని బ్యాటరీ రూమ్‌ను కూడా సీఎం పరిశీలించారు. ఇటువంటి బ్యాటరీ గ్యాలరీనే రెండవ బ్లాక్‌లో అగ్నిప్రమాదానికి గురైందని సీఎంకు సీఎస్ వివరించారు. అనంతరం సీఎంఆర్ఎఫ్ విభాగాన్ని పరిశీలించారు. అక్కడి అపరిశుభ్రతపై అసంతృప్తిని వ్యక్తం చేసిన సీఎం, 24 గంటల్లో చెత్తనంతా క్లీన్ చేయాలని ఆదేశించారు. పని ప్రదేశాల్లో ఎక్కడా తాత్కాలికంగా కూడా చెత్త కనబడటానికి వీళ్లేదని స్పష్టం చేశారు

# మరో 38 మార్కెట్ యార్డ్‌లకు చైర్మన్‌ల నియామకం

అమరావతి, ఏప్రిల్ 4:రాష్ట్రంలో నామినేటెడ్ పదవుల భర్తీ కొనసాగుతున్నది. తాజాగా 38 మార్కెట్ యార్డ్‌లకు ఛైర్మన్లను కూటమి ప్రభుత్వం నియమించింది. వాటిలో 31 టిడిపి, 6 జనసేన, 1 బిజెపి నేతలకు అవకాశం ఇచ్చారు. మిగిలిన మార్కెట్ కమిటీలకు త్వరలోనే ఛైర్మన్లను ప్రకటించనున్నారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా 47 మార్కెట్ కమిటీలకు ఛైర్మన్లను ప్రభుత్వం ప్రకటించింది. వాటిల్లో 37 టిడిపి, 8 జనసేన, 2 బిజెపికి కేటాయించారు.

మంజీరా రచయితల సంఘం
సాహిత్య సభ

ప్రఖ్యాత కవి, రచయిత, తెలంగాణ సాహిత్య అకాడమీ తొలి అధ్యక్షులు
డా॥ నందిని సిధారెడ్డి కథా సంపుటి

'బందారం కథలు'
ఆవిష్కరణ సభ
ఆహ్వానం : ఎన్. భగవాన్ రెడ్డి గారు (రచయిత)
సభాధ్యక్షత : కె. రంగాచారి గారు (మరసం అధ్యక్షులు)
ముఖ్య అతిథి, పుస్తకావిష్కర్త : కె. శ్రీనివాస్ గారు (ప్రముఖ పత్రికా సంపాదకులు)
ఆత్మీయ అతిథి : దేశపతి శ్రీనివాస్ గారు (MLC, ప్రముఖ గాయకులు)
పుస్తక సమీక్ష : డా॥ వి. శంకర్ గారు (కవి, రచయిత)
ఆత్మీయ సందేశాలు : 1. డా॥ తైదల అంజయ్య గారు (కవి, రచయిత)
2. డా॥ పొన్నాల బాలయ్య గారు (కవి, రచయిత)
సమన్వయం : డా॥ సిద్దెంకి యాదగిరి (మరసం ప్రధాన కార్యదర్శి)
వందన సమర్పణ : అలాజ్ పూర్ శ్రీనివాస్ (మరసం ఉపాధ్యక్షుడు)
తేది : 08-04-2025, మంగళవారం సా॥ గం॥ 4.30 ని॥లకు
స్థలం : ప్రెస్‌క్లబ్, సిద్దిపేట
అందరూ రండి..!

# రిజిస్ట్రార్ కార్యాలయాల్లో 'స్లాట్ బుకింగ్' ప్రారంభం..

**-స్లాట్ బుకింగ్ విధానాన్ని ప్రారంభించిన ఏపి మంత్రి అనగాని**

**-ఎవరికీ ఇబ్బంది లేకుండా స్లాట్ బుకింగ్ విధానం**

**-తొలి విడతగా జిల్లా కేంద్రాలలో రిజిస్ట్రార్ కార్యాలయాలలో**

**-నెలాఖరు నాటికి అన్ని సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ లలో సేవలు**

అమరావతి, ఏప్రిల్ 4: ఆంధ్రప్రదేశ్‌లోని రిజిస్ట్రార్ కార్యాలయాల్లో 'స్లాట్ బుకింగ్' విధానం ప్రారంభం అయింది. స్లాట్ బుకింగ్ విధానాన్ని మంత్రి అనగాని సత్యప్రసాద్ ఈరోజు ఉదయం ప్రారంభించారు. తొలి విడతలో భాగంగా రాష్ట్రంలోని 26 జిల్లాల్లోని ప్రధాన రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఈ విధానాన్ని అందుబాటులోకి తీసుకొచ్చారు. మిగిలిన రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఏప్రిల్ చివరి లోగా దశలవారీగా ప్రారంభించనున్నారు.

ఈ సందర్భంగా మంత్రి సత్యప్రసాద్ మాట్లాడుతూ.. వ్యాపారులు, ప్రజల శ్రేయస్సు దృష్ట్యా కీలక నిర్ణయాలు తీసుకుంటున్నామని చెప్పారు. 'పరిపాలనా విధి విధానా లు అందరికి అందుబాటులో ఉండాలని సీఎం చంద్రబాబు ఎప్పుడూ చెప్తుంటారు. పేదలకు న్యాయం జరగాలన్న లక్ష్యంతో పని చేస్తున్నాం. వ్యాపారులు, ప్రజల శ్రేయస్సు దృష్ట్యా నిర్ణయాలు తీసుకుంటున్నాం. వ్యాపారస్థులు, బిల్డర్లు అందరూ స్టేక్ హోల్డర్లుగా ఉండే రెవెన్యు శాఖలో స్లాట్ బుకింగ్ సౌకర్యం ఏర్పాటు జరిగింది. ఇక నుంచి రోజుల తరబడి వేచి చూసే అవకాశం లేకుండా రిజిస్ట్రేషన్ కోసం స్లాట్ బుకింగ్ చేస్కోవచ్చు. అమ్మకదారులు, కొనుగోలుదారులు, సాక్షులు.. ఇలా అందరికీ ఇబ్బంది లేకుండా స్లాట్ బుకింగ్ విధానం అందుబాటులో ఉంటుంది. మంచి ఫలితాలు ఇవ్వాలనే ఉద్దేశంతో ముందుకు వెళున్నాం' అని తెలిపారు.'26 జిల్లా కేంద్రాల్లో స్లాట్ బుకింగ్ సౌకర్యం ఉంటుంది. 290 కి పైగా ఉన్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అందుబాటులో ఉంటుంది. రెవెన్యూ కోసం ప్రజల్ని ఇబ్బంది పెట్టే అవసరం ప్రభుత్వానికి లేదు. భూ వివాదాలు లేకుండా సంస్కరణలు తీసుకువస్తున్నాం. పారదర్శకంగా ఉండడం కోసమే మెరుగైన సౌకర్యాలు అందిస్తున్నాం. అభివృద్ధి కోసం నాలా చట్టాన్ని కూడా తీసేసి కొత్త విధానం తెస్తున్నాం. భూ పరిపాలన, ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్లో మంచి సదుపాయాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం' అని మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు.

'రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో ఎన్నో సంస్కరణలు తీసుకువస్తున్నాము. రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో అవినీతి తగ్గేలా చర్యలు చేపడుతున్నాం. అందులో భాగంగా స్లాట్ విధానం అమలులోకి తేస్తున్నాము' అని రెవెన్యూ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సిసోడియా చెప్పారు.

# రేవంత్ వైఫల్యాలను ఎండగట్టండి

**– బిఆర్ఎస్ శ్రేణులకు కెసిఆర్ పిలుపు**



హైదరాబాద్, ఏప్రిల్ 4:15 నెలల రేవంత్ పాలనలోని వైఫల్యాలను మరింత సమర్ధవంతంగా ప్రజల ముందుకు తీసుకెళ్లాలని బిఆర్ఎస్ అదినేత కెసిఆర్ పార్టీ నేతలను కోరారు.. ఇప్పటికే కొత్తగా అధికారంలోకి వచ్చిన రేవంత్ ఇప్పటికే తగినంత సమయం ఇచ్చామని, ఇక ఉపేక్షించాల్సి అవసరం లేదని తేల్చి చెప్పారు..

బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ మహాసభ నేపథ్యంలో అధినేత కేసీఆర్ అధ్యక్షతన, హైదరాబాద్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లాల పార్టీ ముఖ్య నేతలతో సన్నాహక సమావేశం నేడు ఎర్రవెల్లి నివాసంలో జరిగింది. ఈ సమావేశంలో వరంగల్‌లో నిర్వహించే పార్టీ రజతోత్సవ మహాసభ గురించి నేతలకు కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. జన సమీకరణతో పాటు పలు కీలక అంశాలపై కేసీఆర్ వారితో చర్చించారు.

ఈ సందర్భంగా కెసిఆర్ మాట్లాడుతూ, ప్రజాపాలన అంటూ ప్రజలను కాంగ్రెస్ సర్కార్ అష్టకష్టాలకు గురిచేస్తున్నదని అన్నారు.. పథకాలలో కోతలు పెడుతూ ప్రజలను ఇబ్బంది పెడుతున్నదని అన్నారు.. ఇందిరమ్మ రాజ్యంలో ఏ ఒక్కవర్గం సంతోషంగా లేదని కెసిఆర్ అభిప్రాయపడ్డారు. ఈ అంశాలనే గ్రామ స్థాయి ప్రజలకు సైతం తెలిసి విధంగా గులాబీ శ్రేణులు ప్రచారం చేయాలని పిలువు ఇచ్చారు..

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్, మల్లారెడ్డి, ఎమ్మెల్సీలు శంభీపూర్ రాజు, నవీన్, వాణిదేవి, ఎమ్మెల్యేలు కేపీ వివేకానంద, మాధవరం కృష్ణారావు, పద్మారావు, మాగంటి గోపీనాథ్, బండారి లక్ష్మారెడ్డి, దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, ముఠా గోపాల్, మర్రి రాజశేఖర్ రెడ్డి, కాలేరు వెంకటేశ్, మాజీ ఎమ్మెల్యేలు కొప్పుల మహేష్ రెడ్డి, మెతుకు ఆనంద్, మంచిరెడ్డి కిషన్ రెడ్డి, పైలట్ రోహిత్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు కార్తీక్ రెడ్డి, మన్నె గోవర్ధన్, ముఠా జైసింహా, మాజీ చైర్మన్ క్రిశాంక్ మన్నెతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# దక్షిణ భారతదేశం నుంచి బలమైన ప్రాతినిధ్యం కోసం కేంద్ర సహాయమంత్రి డాక్టర్ మురుగన్ పిలుపు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 4:తమిళనాడు, కేరళ, కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన చలనచిత్ర సంఘాల ప్రతినిధులతో కేంద్ర సమాచార, ప్రసార, పార్లమెంటరీ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి డాక్టర్ ఎల్ మురుగన్ ఈ రోజు వర్చువల్ సమావేశం నిర్వహించారు. సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ సంజయ్ జాజు, సంయుక్త కార్యదర్శి (ఐపి) శ్రీ సి సెంథిల్ రాజన్, సంయుక్త కార్యదర్శి (చలనచిత్రాలు) డాక్టర్ ఎం.ఎన్.అజయ్ నాగభూషణ్ ఈ సమావేశంలో పాల్గొన్నారు.

వేవ్స్ 2025 లో దక్షిణ భారత చలనచిత్ర పరిశ్రమ భాగస్వామ్యం

ఈ ఏడాది మే 1 నుంచి 5 వరకు జరగనున్న వరల్డ్ ఆడియో విజువల్ అండ్ ఎంటర్టైన్మెంట్ సమ్మిట్ (వేవ్స్) పురోగతిపై సమావేశంలో కీలక చర్చలు జరిగాయి. సాంకేతిక నిపుణులు, నిర్మాతలు, దర్శకులు, నటీనటులతో సహా దక్షిణ భారత చిత్ర పరిశ్రమ నుంచి విస్తృత భాగస్వామ్యం అవసరమని సమావేశం అభిప్రాయపడింది. అలాగే, ప్రముఖ నిర్మాణ సంస్థల భాగస్వామ్యంతో వేవ్స్ ప్రాంగణంలో ప్రత్యేక పెవిలియన్ లేదా బూత్ ఏర్పాటు చసృజనాత్మకతలో భారత్ ను అంతర్జాతీయ నాయకత్వ స్థాయిలో నిలబెట్టాలి

ప్రధాని నరేంద్ర మోదీ దార్శనికతకు అనుగుణంగా అన్ని మీడియా విభాగాలను ఒకే గొడుగు కిందకు తీసుకురావాలని వేవ్స్ లక్ష్యంగా పెట్టుకున్నట్టు డాక్టర్ మురుగన్ తెలిపారు. సృజనాత్మకత రంగంలో భారత్ ను అంతర్జాతీయ నాయకత్వ స్థాయిలో నిలబెట్టే దిశగా ఈ కార్యక్రమం ఒక ముఖ్యమైన అడుగు అని ఆయన పునరుద్ఘాటించారు.

ప్రపంచ ఆడియో విజువల్, ఎంటర్‌టైన్‌మెంట్ సమ్మిట్ (వేవ్స్) మొదటి సదస్సును మీడియా, వినోద రంగాలలో ఒక కొత్త అధ్యాయంగా భారత ప్రభుత్వం 2025 మే 1 నుంచి 4 వరకు మహారాష్ట్రలోని ముంబైలో నిర్వహించనుంది.

ఈ చారిత్రాత్మక శిఖరాగ్ర సదస్సు ప్రపంచ నాయకులు, మీడియా నిపుణులు, కళాకారులు, విధానకర్తలు, పరిశ్రమ భాగస్వాములను ఏకతాటిపైకి తెస్తుంది. ప్రస్తుత డిజిటల్ యుగం సవాళ్లను, అవకాశాలను కూడా అందిస్తోంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, స్ట్రీమింగ్ లో విప్లవాలు, మేధో సంపత్తి హక్కులు, తప్పుడు సమాచారం, మీడియా సుస్థిరత ప్రధాన ఆందోళనలుగా ఉన్నాయి. గతంలో ఎన్నడూలేని విధంగా ప్రప్రథమంగా జరుగుతున్న ఈ ప్రత్యేక వేవ్స్ శిఖరాగ్ర సదస్సు సాంస్కృతిక వైవిధ్యాన్ని, నవ్యతను ప్రోత్సహించడం ద్వారా మీడియా వేదికలన్నింటికి సమాన అవకాశాలను అందించి ఈ సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తుంది. ఈ సదస్సు డిజిటల్ యుగంలో దేశాలు-దేశాలు, ప్రజలు-ప్రజలు, సంస్కృతులు-సంస్కృతుల మధ్య అతిపెద్ద ఐక్య కారకంగా మీడియా, వినోద పరిశ్రమ పాత్రను మరింత బలపర్చే కీలక అడుగుగా నిలుస్తుంది. ఐక్యతా శక్తిని ముందుంచుతూ, పంచుకోగలిగిన అంశాలు, మానవజాతి ఎదుర్కొంటున్న సవాళ్లు, ఉమ్మడి అవకాశాలు, సహకార వృద్ధి, పురోగతిపై వేవ్స్ ప్రధానంగా దృష్టి కేంద్రీకరిస్తుంది. ఈ దృష్టికోణం వేవ్స్ ను సౌహార్దత కోసం ఒక ప్రపంచ వేదికగా నిలబెడుతుంది, సరిహద్దులను దాటి అర్థవంతమైన సంభాషణలకు, కార్యాచరణకు దారితీసేలా చేస్తుంది.

వేవ్స్ 2025ను ముంబయిలో నిర్వహించడం ద్వారా, ఈ శిఖరాగ్ర సమావేశం ఆలోచనాపరులైన నాయకులకు ఒక వేదికను అందిస్తుంది. శరవేగంగా మారుతున్న ప్రపంచంలో మీడియా రంగం ఐక్యతకు అతిపెద్ద ప్రేరణగా ఎలా వ్యవహరించగలదో వారు చర్చిస్తారు. ప్రజలు, సంస్కృతులు, దేశాల మధ్య అంతరాలను పూడ్చడానికి, సాంస్కృతిక దౌత్యానికి ఈ రంగం శక్తిమంతమైన ఉత్ప్రేరకంగా పనిచేస్తుంది.

# టాస్ కో-ఆర్డినేటర్‌ను తొలగించాలని ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం డిమాండ్

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 3: టాస్ మహబూబ్ నగర్ జిల్లా కోఆర్డినేటర్ పోస్టులో అక్రమంగా నియమితులైన ఉపాధ్యాయుడు ఎం.శివయ్యను తొలగించాలని ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం(ఉం) నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని రోడ్లు భవనాలశాఖ అతిథి గృహం ఎదుట ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా జీటీఏ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వి.రమేశ్, జంబు కిశోర్, గౌరవ అధ్యక్షుడు నాగం రఘురామిరెడ్డి తదితరులు మాట్లాడారు.

ప్రభుత్వ యాజమాన్య పరిధిలో అర్హులైన స్కూల్ అసిస్టెంట్‌ను నియమించాలని కోరారు. ప్రభుత్వ జీవో ప్రకారం లోకల్ బాడీ మేనేజ్‌మెంట్ టీచర్ ఈ పోస్టుకు అనర్హులన్నారు. శివయ్య నియామకం జీవో విరుద్ధం అన్నారు. టాస్ కోఆర్డినేటర్ పోస్టును ప్రభుత్వ యాజమాన్య పరిధిలో పనిచేస్తున్న స్కూల్ అసిస్టెంట్‌ను నియమించాలని నిబంధనలు స్పష్టంగా చెబుతున్నా, కొందరు అధికారులు ఇలాంటి అక్రమాలకు పాల్పడి అనర్హులకు పట్టం కడుతున్నారని ఆరోపించారు.

విద్యావ్యవస్థను సక్రమంగా నడిపించుటలో బాధ్యతగా కృషిచేయాల్సిన విద్యాశాఖ అధికారులు బాధ్యతారాహితంగా.. ప్రభుత్వ జీవోలకు తిలోదకాలు ఇస్తుండటం విడ్డూరంగా ఉందన్నారు. టాస్ జిల్లా సమన్వయకర్తకు సంబంధించిన జీవోలను, డైరెక్టర్ గారి ఉత్తర్వులను అన్నింటినీ స్పష్టంగా పేర్కొంటూ వివరిస్తూ వచ్చామని అన్నారు.

ఇప్పటికైనా విద్యావ్యవస్థను గాడిలో పెట్టేందుకు అధికారులు కళ్లు తెరవాలి. నిజానిజాలు తెలుసుకోవాలి. సానుకూలంగా ఆలోచించి ప్రభుత్వ ఉత్తర్వులను గౌరవించి న్యాయం చేయాలని అభ్యర్థిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ కె నాగరాజు, కమిటీ సభ్యులు చంద్యానాయక్, గోపాల్, శ్రీనివాస్, వేదప్రకాశ్, జి శ్రీనివాసులు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# స్టార్టప్ మహాకుంభ్‌ను ప్రారంభించనున్న కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ పియూష్ గోయల్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 4:ఈ నెల 3 నుంచి 5 వరకు భారత్ మండపంలో జరగనున్న స్టార్టప్ మహాకుంభ్ రెండో ఎడిషన్‌ను కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ పియూష్ గోయల్ ప్రారంభించనున్నారు. దేశ ఆర్థిక వృద్ధికి మరింతగా దోహదం చేయడంతోపాటు భారత వికాసాన్ని ప్రపంచానికి చాటడం ఈ కార్యక్రమ లక్ష్యం. వాణిజ్యం- పరిశ్రమలు, ఎలక్ట్రానిక్స్- సమాచార సాంకేతిక శాఖల సహాయ మంత్రి శ్రీ జితిన్ ప్రసాద ప్రారంభోత్సవం సందర్భంగా ప్రత్యేకోపన్యాసం చేస్తారు.

అద్వితీయ స్థాయిలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులు, ఆలోచనాపరులంతా ఒక్క వేదికపైకి వచ్చి తమ భావాలను పంచుకోవడానికి, చిరస్థాయిలో నిలిచేలా అనుబంధాలను ఏర్పరచుకోవడానికి అమూల్యమైన వేదికగా ఇది నిలుస్తుంది. సృజనాత్మకత, సహకారాన్ని పెంపొందించడంపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తూ.. స్టార్టప్ మహాకుంభ్ భవిష్యత్ పారిశ్రామికవేత్తల విజయానికి పునాదులు వేస్తుంది. ఈ ఏడాది ఎడిషన్ సందర్భంగా.. కలకత్తా ఐఐఎం, కాశీపూర్ ఐఐఎం, భిలాయ్ ఐఐటీల నుంచి వచ్చినవి సహా 45కు పైగా అంకుర సంస్థల నుంచి గిరిజన వ్యవస్థాపకులు కూడా వేదికను పంచుకోనున్నారు.

పరిశ్రమలు, అంతర్గత వాణిజ్య ప్రోత్సాహక విభాగం సంయుక్త కార్యదర్శి శ్రీ సంజీవ్ కార్యక్రమ ఇతివృత్తాన్ని వివరించారు. ఆయన మాట్లాడుతూ.. "దేశవ్యాప్తంగా అన్ని జిల్లాలతోపాటు ప్రపంచవ్యాప్తంగా (జిలే సే జగత్ తక్) ఉన్న అంకుర సంస్థలు, పారిశ్రామిక 'మహారథుల' నిజమైన సంగమం ఇది. దేశంలోని అనేక జిల్లాలతోపాటు 50 దేశాల నుంచి ప్రతినిధులు హాజరవుతున్న ఈ కార్యక్రమం.. వారి మధ్య అనుసంధానానికి, సహకారానికి గొప్ప అవకాశంగా నిలుస్తుంది. ఓవైపు భారత్ లో తయారైన ఫ్లయింగ్ టాక్సీని ప్రదర్శిస్తుండగా, మరోవైపు కొరియా వంటి దేశాలు 11 స్టార్టప్‌లతో ప్రదర్శన వేదికలను ఏర్పాటు చేస్తున్నాయి. నేపాల్ అతిపెద్ద ప్రదర్శన వేదికను ఏర్పాటు చేస్తోంది. నేపాల్ లోని ఓ అంకుర సంస్థ పర్యావరణ హిత ఇంధనంతో నడిచే రెండు దశల రాకెట్ ను ప్రదర్శిస్తోంది. వచ్చే మూడు రోజుల్లో మరిన్ని కొత్త ఆలోచనలు, మేధోసంపన్నమైన చర్చల కోసం ఉత్సాహంగా ఎదురుచూస్తున్నాను" అన్నారు.

ఈ ప్రతిష్ఠాత్మక స్టార్టప్ కార్యక్రమ తొలి ఎడిషన్ ను 48,581 మంది సందర్శించారు. 26కు పైగా రాష్ట్రాలు, 14కు పైగా దేశాల నుంచి అత్యుత్తమ స్టార్టప్ లు, శరవేగంగా అభివృద్ధి చెందుతున్న సంస్థలు, యూనికార్న్ సంస్థలు సహా 1306 ప్రదర్శనలను అందులో నిర్వహించారు. 300కు పైగా ఇంక్యుబేటర్లు, సత్వర వృద్ధి చోదక సంస్థలు, ఫ్యామిలీ ఆఫీసులతోపాటు 200కు పైగా ప్రముఖ ఏంజెల్ ఇన్వెస్టర్లు, వెంచర్ క్యాపిటలిస్టులు ఇందులో పాల్గొన్నారు.

వివిధ రంగాలకు చెందిన ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులు, ఇంక్యుబేటర్లు, యాక్సిలరేటర్లు, పారిశ్రామిక ప్రముఖులు సహా దేశంలోని అంకుర సంస్థల వ్యవస్థనంతటినీ ఈ స్టార్టప్ మహాకుంభ్ ఒక్కచోట చేరుస్తుంది. ఫిక్కి, అసోచామ్, ఐవీసీఏ, బూట్‌స్ట్రాప్ అడ్వైజరీ- ఫౌండేషన్ నేతృత్వంలో ఈ కార్యక్రమం జరుగుతుండగా.. సిడ్బి, జీఈఎం, ఈసీజీసీ, ఎలక్ట్రానిక్స్- సమాచార సాంకేతికత మంత్రిత్వ శాఖ, డీపీఐఐటీ స్టార్టప్ ఇండియా సహకరిస్తున్నాయి.

# రైతులు మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి : డీఎం సునీత



ఖమ్మం, ఏప్రిల్, 4: (నేటినిజం ప్రతినిధి): రైతులు మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఖమ్మం మార్క్‌ఫెడ్ డీఎం సునీత అన్నారు. శుక్రవారం చింతకాని సహకార సంఘంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. రైతులు దళారులను నమ్మి మోసపోకుండా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల్లో తమ పంటను అమ్ముకోవాలన్నారు.

క్వింటాకు రూ.2,225 మద్దతు ధర ప్రభుత్వం ప్రకటించిందని తెలిపారు. మొక్కజొన్నల తేమ శాతం 14 మించి ఉండకూడదన్నారు. ఈ కార్యక్రమంలో చింతకాని సహకార సంఘం అధ్యక్షుడు కొండపల్లి శేఖర్ రెడ్డి, తాసీల్దార్ కూరపాటి అనంతరాజు, మండల వ్యవసాయ అధికారి మానస, ఆత్మ కమిటీ డైరెక్టర్లు కొప్పుల గోవిందరావు, తూము కోటేశ్వరరావు, సహకార సంఘం ఉపాధ్యక్షుడు మాదినేని రవి, డైరెక్టర్లు కిలారు మనోహర్ బాబు, నన్నక కోటయ్య, సహకార సంఘం సీఈఓ ఎం. శ్రీనివాసరావు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనలో వెనుకటి దుర్భిక్షం : మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి



నల్లగొండ, ఏప్రిల్ 4: రాష్ట్రంలో 2014 కంటే ముందు ఉన్న దుర్భిక్షం మళ్లీ నెలకొన్నదని, కాంగ్రెస్ వచ్చింది కరువు తెచ్చిందని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. నల్లగొండ బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో మాజీ జడ్పీ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డితో కలిసి శుక్రవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కేసీఆర్ పాలనలో వ్యవసాయం స్వర్ణ యుగంలా ఉండేదన్నారు. 2017 నాటికి నల్లగొండ జిల్లా 40 లక్షల టన్నుల ధాన్యాన్ని అందించినట్లు చెప్పారు. వ్యవసాయం పండుగలా మార్చినట్లు, అప్పుడు నిత్యం సమీక్షలు పెడుతూ అనుక్షణం అప్రమత్తంగా ఉండి అన్నదాతలకు బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని సమకూర్చినట్లు తెలిపారు.

## రైతులను నట్టేట ముంచుతున్న మంత్రులు

దురదృష్టవశాత్తు కాంగ్రెస్ వచ్చిన తర్వాత జిల్లాలో ఇద్దరు మంత్రులు ఉన్నా సమీక్షలు లేవు, ఒరిగింది శూన్యం అన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ పాలనలో రైతులు అరిగోస పడుతున్నారన్నారు. కాంగ్రెస్ పాలకులు అన్ని రంగాల్లో విఫలమైనట్లు తెలిపారు. రైతులు అన్ని విషయాల్లో మోసపోయినట్లు చెప్పారు. ఇప్పటివరకు 30 శాతం కూడా రుణమాఫీ జరుగలేదు. రైతు భరోసా లేదు. ధాన్యం కొనుగోళ్లు లేవు. బోనస్ లేదు. మొత్తంమీద రైతులు అప్పుల పాలైనట్లు చెప్పారు. మంత్రులు కమీషన్లు తింటూ దళారులకు అమ్ముడు పోయినట్లు దుయ్యబట్టారు. జిల్లాలో ధాన్యానికి మద్దతు ధర రావడం లేదని, తమ పాలనలో మిల్లర్ల వద్ద ఉండి పర్యవేక్షణ చేస్తూ మద్దతు ధర అందించినట్లు వెల్లడించారు. ఇప్పుడు మిల్లర్లు, దళారుల వద్ద కమీషన్లు తింటూ మంత్రులు రైతులను నట్టేట ముంచుతున్నట్లు తెలిపారు.

కాంగ్రెస్ కార్యకర్తల్లా అధికారులు

జిల్లాలో ఎక్కడా ధాన్యం కొనుగోళ్లు సక్రమంగా జరగడం లేదని జగదీశ్‌రెడ్డి అన్నారు. బోనస్ అంశం బోగస్ అయిందన్నారు. బోనస్ ఇవ్వకుండా ప్రభుత్వం మొండి చేయి చూపిందని విమర్శించారు. నల్లగొండలో ఓ మంత్రికి సోయి లేదని, ఎప్పుడు మైకంలో ఉంటాడని, రైతులంటే లెక్కలేదని, కమీషన్ల దందాలో నిమగ్నమైనట్లు తెలిపారు. ఎవ్వరు ప్రశ్నిస్తే వారిపై కేసులు పెట్టి భయపెడుతున్నారని, తాము కేసులకు భయపడే వాళ్లం కాదన్నారు. ప్రజా సమస్యలు పట్టించుకోకుండా గాల్లో హెలికాప్టర్లలో తిరుగుతూ ఎంజాయ్ చేస్తున్నట్లు చెప్పారు. అధికారులు కూడా కాంగ్రెస్ కార్యకర్తల్లాగా మాట్లాడుతున్నారని, జిల్లా కలెక్టర్ నిబంధనల ప్రకారం నడుచుకోవాలని, అంతేగానీ కాంగ్రెస్ కార్యకర్తలాగా మాట్లాడొద్దని హితవు పలికారు. పోలీసులు కూడా అతి చేయొద్దని, చట్టం ప్రకారం నడుచుకోవాలన్నారు. బీఆర్ఎస్ నాయకులపై అక్రమ కేసులు పెడితే ఊరుకోమని హెచ్చరించారు. ఇప్పటికైనా ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించి రైతులను ఆదుకోవాలని పేర్కొన్నారు.

# పిల్లలు చదువుతోపాటు ఆటల్లో పాల్గొనాలి : ఏసీపీ పురుషోత్తం రెడ్డి

మెదక్, ఏప్రిల్ 3: రాయపోల్ మండల కేంద్రంలో ఉన్న కస్తూర్బా బాలికల పాఠశాలలో ఆట వస్తువులు లేవని రాయపోల్ ఎస్ఐకి పాఠశాల ప్రిన్సిపల్ తెలియజేయగా ఎస్ఐ రఘుపతి వెంటనే తన స్నేహితురాలైన సీహెచ్ ప్రశాంతి రెడ్డి (సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ అమెరికా) విషయం తెలియజేశారు. ఈ మేరకు ఆమె వెంటనే స్పందించి రూ.10 వేలు విలువగల ఆట వస్తువులు పంపించారు. వీటిని ఇవాళ గజ్వేల్ ఏసీపీ పురుషోత్తం రెడ్డి విద్యార్థులకు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఏసీపీ పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ.. ఆట వస్తువులు పంపించిన ప్రశాంతి రెడ్డిని అభినందించారు. అదేవిధంగా పిల్లలు చదువుతోపాటు ఆటల్లో పాల్గొంటూ మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉండాలని సూచించారు. చదువుకు, ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ప్రాముఖ్యత ఇవ్వాలని తెలిపారు. పిల్లలకు ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే డయల్ 100కు లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

మహిళల రక్షణకు మహిళలు, పిల్లల రక్షణకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి.. సేవలు అందించడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. మంచిగా చదువుకొని ఉన్నత స్థానాల్లో స్థిరపడాలని తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని సూచించారు. పిల్లలపై తల్లిదండ్రులు ఎన్నో ఆశలు పెట్టుకుంటారని.. మీరు శ్రద్ధగా చదివి మంచి స్థానాల్లో ఉంటే తల్లిదండ్రులకు అంతకు మించిన సంపద ఆనందం మరేది ఉండదని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ సుగంధ, ఉపాధ్యాయులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# నత్తనడకగా కరకట్ట పనులు – తుమ్మల ఆగ్రహం

**-నిధులు కేటాయించిన నిర్మాణంలో అలసత్వంపై అసంతృప్తి**

**-జూన్ మొదటి వారం కల్లా పూర్తి చేయాలని ఆదేశాలు**

భద్రాచలం, ఏప్రిల్ 4 : భద్రాచలంలో నిధులు కేటాయించినప్పటికీ కరకట్ట పనులు పూర్తి కాకపోవడం పట్ల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆగ్రహం వ్యక్తంచేశారు. శుక్రవారం భద్రాచలంలో పర్యటించిన స్థానిక సుభాష్ నగర్ కాలనీ ప్రాంతంలో జరుగుతున్న కరకట్ట పనులను పర్యవేక్షించారు. ఈ క్రమంలో బాధ్యులను పిలిచి పనులు జరుగుతున్న విధానంపై ఆరా తీశారు. దీనికి సంబంధిత అధికారులు ఇరిగేషన్ శాఖ వారు సహకరించడం లేదని తెలపటంతో మంత్రితోనూ, సంబంధిత బాధ్యతను మాట్లాడతానని తక్షణమే వేగవంతంగా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.

మళ్లీ జూన్ వస్తే వర్షాలు ప్రారంభమవుతాయని, మళ్లీ భద్రాచలం ముంపునకు గురికావాలా అంటూ అధికారుల వద్ద ఆగ్రహం వ్యక్తం చేశారు. నేషనల్ హైవే డీఈతో సైతం ఆయన మాట్లాడారు. ఆ శాఖకు చెందిన ఉన్నతాధికారులు రాకపోవడం కారణమేంటని ప్రశ్నించారు. అనంతరం కలెక్టర్ తో మాట్లాడుతూ సంబంధిత శాఖ డీఈ, ఎస్.ఇ, సి.ఇలతో సమావేశం ఏర్పాటు చేసి తక్షణమే పనులు పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వెంకట్రావు, అటవీ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పీ రోహిత్ రాజ్, తదితరులు పాల్గొన్నారు.

# బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలి : కలెక్టర్ బీఎం సంతోష్



మహబూబ్‌నగర్, ఏప్రిల్ 3: జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి దేవస్థానాన్ని భక్తులకు సౌకర్యవంతంగా,పర్యాటక అభివృద్ధికి అనుకూలంగా తీర్చిదిద్దేందుకు సమగ్ర ప్రణాళికను రూపొందించి అమలు చేయాలని జిల్లా కలెక్టర్ బీఎం సంతోష్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం అలంపూర్‌లోని జోగులాంబ దేవస్థానం అభివృద్ధి కోసం కమిటీ సభ్యులతో కలిసి ఆలయ అభివృద్ధి పనులను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

ఈ సందర్భంగా ఆలంపూర్‌పరిధిలోని పలు ముఖ్య ప్రాంతాలను సందర్శించారు.

ఆయన మాట్లాడుతూ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి దేవస్థానాన్ని భక్తులకు ఆధునిక సౌకర్యాలతో పాటు, పర్యాటకంగా అభివృద్ధి చేయాలని ఆదేశించారు. దేవస్థానానికి దిశానిర్దేశకంగా ఏర్పాటు చేసిన బోర్డులను ఇటిక్యాల క్రాస్ రోడ్, మనోపాడ్, అలంపూర్ క్రాస్ రోడ్, అలంపూర్ ఫ్లైఓవర్ వద్ద పరిశీలించారు. ఈ బోర్డులను మరింత ఆకర్షణీయంగా, సృజనాత్మకంగా పునఃరూపకల్పన చేయాలన్నారు.

హైదరాబాద్ నుంచి ఎర్రవల్లి, ఎర్రవల్లి నుంచి అలంపూర్ జాతీయ రహదారి మార్గంలో కీలక ప్రదేశాల్లో దిశానిర్దేశక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. ఈ ప్రదేశాల్లో ఆకర్షణీయంగా ల్యాండ్ స్కేపింగ్ చేయడంతో పాటు, దేవస్థానం చరిత్రను ప్రతిబింబించే విధంగా ఉండాలని,స్పష్టమైన పెద్ద అక్షరాలతో సమాచార బోర్డులు ఏర్పాటు చేయాలని అన్నారు.


అలంపూర్ క్రాస్ రోడ్ వద్ద అండర్‌పాస్ ఫ్లైఓవర్‌ను పరిశీలించి,ఆలయ సంస్కృతి, చరిత్రను ప్రతిబింబించే చిత్రలేఖనాలు, పెయింటింగ్ పనులు చేపట్టాలని సూచించారు. భక్తుల సౌకర్యార్థం పార్కింగ్ ఇతర సదుపాయాలు కల్పించేందుకు అక్కడే ఉన్న 20 ఎకరాల ప్రభుత్వ సీలింగ్ భూమిని పరిశీలించారు.

రహదారి పక్కన అవెన్యూ ప్లాంటేషన్ చేపట్టాలని ఆర్ అండ్ బి శాఖను ఆదేశించారు.

అలంపూర్ రైల్వే గేట్ వద్ద నిర్మాణంలో ఉన్న ఆలయ అర్చ్‌ను పరిశీలించి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పాపనాశి ఆలయాన్ని సందర్శించి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ, నర్సింగ రావు, ఆర్డీవో శ్రీనివాసరావు, దేవాలయ చైర్మన్ నాగేశ్వర్, దేవదాయ శాఖ రీజినల్ జాయింట్ కమిషనర్ రామకృష్ణ రావు తదితరులు పాల్గొన్నారు.

# శోభాయాత్ర ప్రశాంతంగా సాగిపోవాలి

**-డ్రోన్ల కోసం అనుమతి తీసుకోవాలి**
**-డీజేకు బదులు సౌండ్ సిస్టమ్ వాడండి**
**-సమన్వయ సమావేశంలో సీపీ సీవీ ఆనంద్**




హైదరాబాద్, ఏప్రిల్ 4:ఈ నెల 6న జరగనున్న శ్రీ రామ నవమి శోభాయాత్ర సజావుగా సాగిపోయేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ కోరారు. గురువారం సీతారామ్ బాగ్‌లోని ద్రౌపది గార్డెన్‌లో అన్ని శాఖల అధికారులతో శోభాయాత్రపై సమన్వయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సీవీ ఆనంద్ మాట్లాడుతూ సీతారాం బాగ్ నుండి హనుమాన్ వ్యాయామ శాల వరకు జరిగే ఈ యాత్రలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసు సిబ్బందికి సూచించారు. మధ్యాహ్నం ఒంటిగంటకు యాత్ర తప్పనిసరిగా ప్రారంభమయ్యేలా ఏర్పాట్లు చేసుకోవాలని చెప్పారు.

శోభా యాత్ర దారులు చాలా చిన్నగా ఉండటం వలన, పెద్ద టస్కర్ వాహనాలు వెళ్ళడానికి చాలా ఇబ్బందిగా ఉంటుందని,ముందస్తుగా వాహనాలతో ఒక ట్రయల్ రన్ ఏర్పాటు చేసుకోవాలని ఉత్సవ సమితి సభ్యులను సూచించారు. డ్రోన్ల కోసం ముందస్తు అనుమతి తీసుకోవాలని చెప్పారు. గుండె జబ్బులకు, వినికిడి సమస్యలకు కారణమవుతున్న డీజే సిస్టమ్‌ను కాకుండా సౌండ్ సిస్టమ్ వాడాలని సూచించారు. శోభా యాత్రలో ఇతర వర్గాలను కించ పరిచే విధంగా పాటలు, ప్రసంగాలు లేకుండా చూసుకోవాలని నిర్వాహకులను కోరినారు. శోభా యాత్ర నిర్వాహకులు విగ్రహాల ప్రతిమల ఎత్తులో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.

శ్రీ రామ నవమి శోభా యాత్రకు హైదరాబాదు సిటీ పోలీసు అన్ని విభాగాలను కలిపి మరియు స్పెషల్ పోలీసులు కలుపుకుని 20 వేల మంది పోలీసులతో బందోబస్తు నిర్వహించడానికి సన్నాహాలు చేస్తున్నామని సీపీ సీవీ ఆనంద్ తెలిపారు. నేరస్తులపై షీ టీం, సీసీఎస్ పోలీసులతో వారి కదలికలపై పూర్తి స్థాయిలో నిఘా ఏర్పాటు చేశా మని తెలిపారు. సమావేశము అనంతరం సీపీ సీవీ ఆనంద్, జిహెచ్ఎంసీ అడిషనల్ కమిషనర్, భాగ్యనగర్ శ్రీరామనవమి ఉత్సవ సమితి సభ్యులు, ఆర్అండ్ బీ, విద్యుత్తు, అగ్నిమాపక తదితర శాఖల అధికారులు కలిసి శోభా యాత్ర ప్రధాన ఊరేగింపు మార్గాన్ని పరిశీలించారు.

మంగళ్‌హాట్ నుంచి ఊరేగింపు మొదలై పురానాపూల్ గాంధీ విగ్రహం, జుమేరాత్ బజార్, సిద్ది అంబర్ బజార్, అఫ్జల్ గంజ్, గౌలిగుడ, కోటి ఆంధ్రా బ్యాంకు చౌరస్తాల ద్వారా ప్రయాణించి హనుమాన్ వ్యాయామ శాల గ్రౌండ్ వద్ద ముగుస్తుంది. ఈ కార్యక్రమం లో విక్రమ్ సింగ్ మాన్, లా అండ్ ఆర్డర్ అడిషనల్ సీపీ లా అండ్ ఆర్డర్, జాయింట్ సీపీ జోయల్ డేవిస్, డీసీపీలు జి.చంద్ర మోహన్, బి. బాలస్వామి, జీహెచ్ఎంసీ అడిషనల్ కమిషనర్ రఘు ప్రసాద్, డీవైఆర్ఎం ఆర్టీసీ శ్రీనివాసరావు, భాగ్యనగర్ ఉత్సవ కమిటీ సెక్రటరీ , భగవంతరావు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో మల్టీ మోడల్ లాజిస్టిక్స్ పార్కులు

హైదరాబాద్, ఏప్రిల్ 4:జీ. దేశవ్యాప్తంగా వివిధ ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు వాటి సాధ్యాసాధ్యాలను బేరీజు వేసుకుని అన్ని రకాల రవాణా వ్యవస్థలను ఏకీకృతం చేసేలా సంబంధిత మౌలిక సదుపాయాలను ఒకేచోట (మల్టీ మోడల్ లాజిస్టిక్స్ పార్కులను - ఎంఎంఎల్పీ) అభివృద్ధి చేస్తున్నాయి. రవాణా సంబంధిత సామర్థ్యాలను మెరుగుపరచడం కోసం దేశవ్యాప్తంగా 35 ప్రదేశాల్లో మల్టీ మోడల్ లాజిస్టిక్ పార్కుల అభివృద్ధికి ప్రభుత్వం ఆమోదం తెలిపింది. రవాణా వ్యయాన్ని తగ్గించడానికి కూడా ఇది ఉపయోగపడుతుంది.

ఆమోదం పొందిన ప్రదేశాల్లో జోగిఘోపా, చెన్నై, బెంగళూరు, నాగపూర్, ఇండోర్ వద్ద గల 5 ఎంఎంఎల్పీల పనులు జరుగుతున్నాయి. 2025-26, 2026-27 నాటికి అందుబాటులోకి వస్తాయని భావిస్తున్నారు.

మంజూరైన 5 ఎంఎంఎల్పీలకు కేటాయించిన మొత్తాన్ని అనుబంధం-1లో పొందుపరచడమైనది.

మంజూరైన 5 ఎంఎంఎల్పీలకు సంబంధించి రవాణా పరిమాణ అంచనాలు అనుబంధం-2లో పొందుపరచడమైనది.

రాజ్యసభలో అడిగిన నక్షత్రపు గుర్తు లేని ప్రశ్న (3619)కు సమాధానంగా ఇచ్చిన ఓ లిఖితపూర్వక ప్రకటనలో కేంద్ర రోడ్డు రవాణా, హైవేల శాఖ మంత్రి శ్రీ నితిన్ గడ్కరీ ఈ సమాచారాన్ని అందించారు.

# ఖనిజ సంపదను కొల్లగొట్టడానికే... 'ఆపరేషన్ కగార్' : ఐఎఫ్‌టీయూ




హైదరాబాద్, ఏప్రిల్ 4:ఖనిజ సంపదను కొల్లగొట్టడానికే ఆపరేషన్ కగార్ పేరుతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసి గిరిజనులపై హత్యాకాండాను మోపుతూ వందలాది మందిని పొట్టనపెట్టడం దుర్మార్గమని, వెంటనే ఆపరేషన్ కగార్‌ను విరమించుకోవాలని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర సహాయ కార్యదర్శి పి. శివబాబు డిమాండ్ చేశారు.

ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలని కోరుతూ ఈ నెల 8న ఇందిరాపార్క్ వద్ద నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని జవహర్‌నగర్ కార్పొరేషన్‌లోని అంబేద్కర్ ప్రధాన చౌరస్తాలో ఐఎఫ్‌టీయూ రాష్ట్ర సహాయ కార్యదర్శి పి. శివబాబు ఆధ్వర్యంలో శుక్రవారం పోస్టర్‌ను ఆవిష్కరణ చేశారు.

ఈ సందర్భంగా శివబాబు మాట్లాడుతూ.. కార్పొరేట్ కంపెనీలకు అడవులను, సందపదను కట్టబెట్టే ప్రయత్నాలను బీజేపీ ప్రభుత్వం రద్దుచేసుకోవాలని డిమాండ్ చేశారు. లేకుంటే పెద్ద ఎత్తున ఉద్యమాలకు సిద్ధం అవుతామని హెచ్చరించారు. జల్ జంగిల్ జమీన్ కోసం పోరాడుతున్న అడవి బిడ్డలను రక్షించుకుందామని పిలుపునిచ్చారు. ఈ నెల 8న ఇందిరాపార్క్ వద్ద సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో నిర్వహించే ధర్నాకు ఐఎఫ్‌టీయూ పూర్తి మద్దతు తెలుపుతుందని అన్నారు. కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని ధర్నాను విజయవంతం చేయాలని కోరారు.

# పునరుద్ధరించిన ఎస్ ఎల్ బి సి కన్వేయర్ బెల్టు

**-కొనసాగుతున్న స్టీల్ వ్యర్థ పదార్థాల తొలగింపు**
**-ఎస్ ఎల్ బి సి, టన్నెల్ ప్రత్యేక అధికారి శివ శంకర్ లోతేటి**

హైదరాబాద్ ఏప్రిల్ 4 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );నిరంతరాయంగా కొనసాగుతున్న మట్టి తవ్వకాలు, డి వాటరింగ్ ప్రక్రియ,ఎస్ ఎల్ బి సి, టన్నెల్ ప్రత్యేక అధికారి శివ శంకర్ లోతేటి,శుక్రవారం ఎస్ ఎల్ బి సి, టన్నెల్ లోపల జరుగుతున్న సహాయక చర్యలపై సహాయక బృందాల ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ప్రత్యేక అధికారి శివశంకర్ లోతేటి.సమీక్ష సమావేశం అనంతరం ప్రత్యేక అధికారి శివ శంకర్ లోతేటి, మాట్లాడుతూ... సహాయక బృందాలు తమకు కేటాయించిన పనిని పూర్తి స్థాయిలో చేపడుతూ..సహాయక చర్యలు వేగవంతం చేస్తున్నట్లు తెలిపారు.టన్నెల్ లోపల అత్యధికంగా పేరుకుపోయిన స్టీలు ను లోకో ట్రైన్ ద్వారా బయటకు తరలిస్తున్నట్లు వివరించారు. టన్నెల్ లోపల 24 గంటల పాటు 5 ఎస్కావేటర్లు స్టీలు భాగాలను, ప్రమాద ప్రదేశంలో భారీగా ఉన్న రాళ్లను లోకో ట్రైన్ ప్లాట్ ఫామ్ పైకి తరలిస్తూ ,మట్టి తవ్వకాలు చేపడుతూ 100 మీటర్ల వరకు పునరుద్ధరించిన కన్వేయర్ బెల్టు ద్వారా మట్టి , బురదను,బయటకు తరలిస్తున్నట్లు తెలియజేశారు. . టన్నెల్ లోపల ఉన్న ఊట నీటిని నిరంతరం బయటకు పంపింగ్ చేస్తున్నట్లు తెలియ జేశారు. సహాయక బృందాలకు అవసరమైన వసతులను కల్పిస్తూ, ఆహారం, ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ సహాయక చర్యల పురోగతిపై ప్రతి రోజూ సమీక్ష సమావేశం నిర్వహిస్తూ, సహాయక చర్యలు వేగవంతం చేస్తున్నట్లు వివరించారు.ఈ సమీక్ష సమావేశంలో, ఆర్మీ అధికారులు వికాస్ సింగ్, విజయ్ కుమార్, సింగరేణి మైన్స్ రిస్క్యూ జనరల్ మేనేజర్ బైద్య, ఎస్ డి ఆర్ ఎఫ్ అధికారి గిరిధర్ రెడ్డి, హైడ్రా అధికారి, దక్షిణ మధ్య రైల్వే అధికారి రవీంద్రనాథ్, నీటిపారుదల శాఖ డి ఈ శ్రీనివాసులు, , జి ఎస్ ఐ అధికారులు రాజ్ కుమార్, జె పి కంపెనీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కొన్ని నెలలుగా పెండింగ్.. కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేయాలి.. కీసర ఆర్డీవోకు విజ్ఞప్తి



హైదరాబాద్, ఏప్రిల్ 4: నాగారం మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి ఆధ్వర్యంలో కొన్ని నెలలుగా పెండింగ్‌లో ఉన్న కళ్యాణలక్ష్మి చెక్కులను వెంటనే అందించాలని కీసర ఆర్డీవో వెంకట ఉపేందర్ రెడ్డికి ఇవాళ వినతి పత్రం అందజేశారు.

ఈ సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ.. నాగారం మున్సిపాలిటీ పరిధిలో 80 చెక్కులు, కీసర ఆర్డీవో డివిజన్ పరిధిలో సుమారు 2000 చెక్కులు పెండింగ్‌లో ఉన్నాయని అన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఉండడం, స్థానిక మేడ్చల్ ఎమ్మెల్యే బీఆర్ఎస్ పార్టీకి చెందిన వ్యక్తి ఎమ్మెల్యే కావడం వల్ల, ఇరువురి పార్టీల సమన్వయ లోపం వల్ల సమయానికి చెక్కుల పంపిణీ చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రభుత్వం త్వరగా స్పందించి పెండింగ్‌లో ఉన్న చెక్కులను వెంటనే పంపిణీ చేయాలని ఆర్డీవోను కోరారు. స్పందించిన ఆర్డీవో తగిన చర్యలు తీసుకుంటామని, సంబంధిత ఎమ్మార్వోలకు వెంటనే ఆదేశాలు జారీ చేసి.. చెక్కులను పంపిణీ చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు బిజ్జా శ్రీనివాస్ గౌడ్, బుద్ధవరం లక్ష్మి, నాగారం మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షుడు కొండబోయిన నాగరాజ్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# వక్ఫ్ (సవరణ) బిల్లు 2025 పై సుప్రీం కోర్టులో సవాల్ చేస్తాం: ఖర్గే

న్యూఢిల్లీ ఏప్రిల్ 4 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: పార్లమెంట్ ఆమోదించిన వక్ఫ్ (సవరణ) బిల్లు 2025 రాజ్యాంగబద్ధతను తాము 'అతి త్వరలో' సుప్రీం కోర్టులో సవాల్ చేస్తామని కాంగ్రెస్ పార్టీ శుక్రవారం ప్రకటించింది. రాజ్యాంగంలో పొందుపరచిన సూత్రాలు, నిబంధనలు, పద్ధతులపై మోడీ ప్రభుత్వ 'దాడులు' అన్నిటినీ తాము ప్రతిఘటిస్తూనే ఉంటామని కూడా ప్రతిపక్షం తెలియజేసింది. రాజ్యసభ 13 గంటలకు పైగా చర్చ అనంతరం ఆ వివాదాస్పద చట్టాన్ని ఆమోదించిన తరువాత బిల్లుకు శుక్రవారం తెల్లవారు జామున పార్లమెంట్ ఆమోద ముద్ర లభించినట్లు అయింది. 'వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును మైనారిటీలనే వేధించేందుకు తీసుకువచ్చారన్న భావన కలిగేలా బిల్లుకు సంబంధించి దేశంలో వాతావరణం నెలకొన్నది.లోక్‌సభలో రాత్రి బాగా పొద్దుపోయిన తరువాత బిల్లును ఆమోదించినప్పుడు అనుకూలంగా 288 వోట్లు, వ్యతిరేకంగా 232 వోట్లు వచ్చాయి. ఇది ఎలా సంభవించింది? అంటే బిల్లులో అనేక లోపాలు ఉన్నాయన్న మాట' అని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే 'ఎక్స్'లో హిందీ పోస్ట్‌లో పేర్కొన్నారు. వివిధ పార్టీల నుంచి వ్యతిరేకత ఉన్నప్పటికీ బిల్లును నిరంకుశంగా తీసుకువచ్చారని దీని నుంచి ఎవరైనా ఊహించవచ్చునని ఆయన అన్నారు. 'ఈ 'బలమే సరైనది' అనేది ఎవ్వరికీ మంచిది కాబోదు' అని ఖర్గే వ్యాఖ్యానించారు. 'వక్ఫ్ (సవరణ) బిల్లు రాజ్యాంగబద్ధతను ఐఎన్‌సి సుప్రీం కోర్టులో అతి త్వరలో సవాల్ చేస్తుంది' అని ఏఐసిసి ప్రధాన కార్యదర్శి సంస్థాగత ఇన్‌చార్జి జైరామ్ రమేష్ 'ఎక్స్' పోస్ట్‌లో

# ఇసుక అక్రమ రవాణాపై చర్యలు : ఎస్పీ నరసింహా



నల్గొండ, ఏప్రిల్ 4: ఇసుక అక్రమ రవాణా జరగకుండా పోలీసులు తనిఖీ చేసి అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ అన్నారు. శుక్రవారం అర్వపల్లి పోలీస్ స్టేషన్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్ పరిసరాలను, సీజ్ చేసిన వాహనాలను పరిశీలించారు. అలాగే రిసెప్షన్, ఫిర్యాదు నిర్వహణ, స్టేషన్ రికార్డ్స్, హిస్టరీ షీట్స్, మండల భౌగోళిక స్థితి, నేరాల నమోదు, కేసుల స్థితిగతులు, కోర్టు క్యాలెండర్, సాంకేతికత మొదలగు వాటిని పరిశీలించారు.

అక్రమ రవాణా, అసాంఘిక కార్యకలాపాలను నిరోధించాలని ఆదేశించారు.సిబ్బంది బాధ్యతగా పని చేస్తూ మండల పరిధిలో పెట్రోలింగ్ పెంచా లని, డయల్ 100 కాల్స్ పై వేగంగా స్పందించాలన్నారు. రోడ్డు ప్రమాదా లు, సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. అనుమతుల పేరిట ఇసుక అక్ర మ రవాణా జరగకుండా నిరంతరం తనిఖీలు చేయాలని వాహనాల అనుమతుల రసీదులు పరిశీలించా లని తెలిపారు. రెవెన్యూ అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఇసుక అక్రమ రవాణా జరగకుండా అరికట్టాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ పార్థసారథి, నాగారం సీఐ రఘువీర్ రెడ్డి, ఎస్ఐ బాలకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

# తీరప్రాంత సరకు రవాణా బిల్లు సహకార సమాఖ్య స్ఫూర్తిపై గట్టిగా ఆధారపడి ఉంది" : సర్బానంద సోనోవాల్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 4:రహదారులు, రైలు మార్గాలపై భారాన్ని తగ్గిస్తూ సముద్రాల మీద అందుబాటు ధరల్లో సుస్థిర విశ్వసనీయ రవాణాను అందించే తీరప్రాంత వాణిజ్యానికి సంబంధించి ప్రత్యేక చట్టపరమైన ఫ్రేమ్‌వర్క్‌కు మార్గం సుగమం చేసే తీరప్రాంత సరకు రవాణా బిల్లు-2024 (కోస్టల్ షిప్పింగ్ బిల్లు)ను లోక్‌సభ ఆమోదించింది. "ఈ బిల్లు భారతదేశ విస్తారమైన, వ్యూహాత్మక తీరప్రాంత పూర్తి సామర్థ్యాన్ని వెలికితీసేందుకు ప్రయత్నిస్తుంది, తీరప్రాంత వాణిజ్యానికి ప్రత్యేక చట్టపరమైన ఫ్రేమ్‌వర్క్ అందిస్తుంది" అని కేంద్ర ఓడరేవులు, సరకు రవాణా, జలమార్గాల మంత్రి శ్రీ సర్బానంద సోనోవాల్ ప్రధానంగా పేర్కొన్నారు.

ఈ బిల్లు తీరప్రాంత వాణిజ్యాన్ని సులభతరం చేస్తూ పోటీని పెంచాలని లక్ష్యంగా పెట్టుకుంది. అంతేకాకుండా, ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ విస్తృత దార్శనికత అయిన జాతీయ సరకు రవాణా విధానంతో అనుసంధానమై ఉంటుంది. వ్యాపార సరకు రవాణా చట్టం-1958(మర్చంట్ షిప్పింగ్ యాక్ట్) వంటి చట్టంలో వివిధ నిబంధనల్లో ఉన్న కాలపరిమితిలను మార్చుతూ భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న చట్టపరమైన ఫ్రేమ్‌వర్క్‌ను ఈ బిల్లు అందిస్తుంది. ప్రతిపాదిత బిల్లు భారత తీరప్రాంత వాణిజ్యంలో విదేశీ నౌకల నియంత్రణ, అనుమతులకు సంబంధించి కీలక నిబంధనలను ప్రవేశపెడుతోంది. ఇది జాతీయ తీరప్రాంత, అంతర్గత సరకు రవాణా వ్యూహాత్మక ప్రణాళిక రూపకల్పనను తప్పనిసరి చేయటమే కాకుండా తీరప్రాంత సరకు రవాణా విషయంలో జాతీయ డేటాబేస్‌ను ఏర్పాటు చేయనుంది. ఈ బిల్లు భారత సంస్థలు అద్దెకు తీసుకున్న విదేశీ నౌకలను కూడా నియంత్రిస్తుంది. చట్టాలను నేరరహితంగా మార్చాలన్న ప్రభుత్వ ఆలోచనకు అనుగుణంగా వివిధ ఉల్లంఘనలకు జరిమానాలను విధిస్తోంది. సమాచారాన్ని పొందేందుకు, ఆదేశాలను జారీ చేయడానికి, నిబంధనలను అనుసరించేలా చర్యలు తీసుకునేందుకు సరకు రవాణా ప్రాధికార సంస్థ డైరెక్టర్ జనరల్‌ను అనుమతిస్తోంది. అదే సమయంలో దేశంలో క్రమబద్ధమైన, సమర్థవంతమైన తీరప్రాంత సరకు రవాణా ఉండేలా చూసుకునేందుకు మినహాయింపులు, నియంత్రణ పర్యవేక్షణ విషయంలో కేంద్ర ప్రభుత్వానికి అధికారం ఇస్తోంది.

ఈ సందర్భంగా కేంద్ర మంత్రి శ్రీ సర్బానంద సోనోవాల్ మాట్లాడుతూ.. "తీరప్రాంత సరకు రవాణా బిల్లు స్థానిక ఆకాంక్షలను జాతీయ లక్ష్యాలతో సమీకృతం చేస్తుంది. సముద్ర రంగ దార్శనికత 2047 కింద రాబోయే 25 సంవత్సరాల తీరప్రాంత ఆర్థిక వృద్ధికి ఒక ఫ్రేమ్‌వర్క్‌ను అందిస్తుంది. ఇది కీలకమైన విషయాల్లో సరకు రవాణాకు సంబంధించి విదేశీ నౌకలపై ఆధారపడటాన్ని తగ్గించడానికి దారితీస్తూ.. భారతీయ సంస్థల యాజమాన్యం, నిర్వహణలో ఉండే సరకు రవాణా ఏర్పాటు చేసుకోవాలన్న విస్తృత లక్ష్యంతో ఈ బిల్లు ఉంది. ఇది రవాణా ఖర్చులను తగ్గిస్తుంది. హరిత రవాణాను ప్రోత్సహిస్తుంది. ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ 'మేక్ ఇన్ ఇండియా' దార్శనికతకు ఇది మద్దతిస్తుంది. నౌకా నిర్మాణం, నౌకాశ్రయ సేవలు, నౌకల నిర్వహణలో వేలాది ఉద్యోగాలను సృష్టిస్తుంది. తీరప్రాంత వాణిజ్యం కోసం ప్రత్యేక చట్టం విషయంలో అంతర్జాతీయ ఉత్తమ పద్ధతులకు అనుగుణంగా భారత పరిస్థితులకు తగ్గట్లు ఈ బిల్లును రూపొందించారు. ఈ బిల్లు తీరప్రాంత వాణిజ్యాన్ని ప్రోత్సహించడానికి, అంతర్గత జలమార్గాలు, నదీతీర ఆర్థిక వ్యవస్థను ముందుకు తీసుకెళ్లేందుకు ఒక ప్రత్యేకమైన చట్టపరమైన ఫ్రేమ్‌వర్క్‌ను అందిస్తూ.. అదే సమయంలో రోడ్డు, రైలు మార్గాలపై ఓవర్‌లోడ్ భారాన్ని తగ్గిస్తూ తక్కువ ఖర్చుతో కూడిన విశ్వసనీమైన, సుస్థిరమైన ప్రత్యామ్నా యాన్ని అందిస్తుంది.

తీరప్రాంత సరకు రవాణా బిల్లు-2024 సరకు రవాణా ఖర్చులను తగ్గించడం, సుస్థిరమైన రవాణాను ప్రోత్సహించాలని లక్ష్యంగా పెట్టుకుంది.

లాభదాయకమైన, ఉద్గారాలు తక్కువ ఉండే తీరప్రాంత సరకు రవాణా.. తీరికలేకుండా ఉన్న రోడ్డు, రైలు మార్గాలపై భారాన్ని తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. భారతీయ నౌకలకు సాధారణ ట్రేడింగ్ లైసెన్స్ అవసరాన్ని తొలగించడం(క్లాజ్ 3), చట్టపరమైన భారాన్ని తగ్గించటం, వ్యాపార నిర్వహణను సులభతర చేయటం ఈ బిల్లులో ఉన్న కీలక నిబంధనలు. భారత నౌకా నిర్మాణం, నావికులకు ఉపాధి కల్పించే షరతులతో సరకు రవాణా డైరెక్టర్ జనరల్(క్లాజ్ 4) జారీ చేసిన లైసెన్స్ కింద మాత్రమే విదేశీ నౌకలు తీరప్రాంత వాణిజ్యంలో ఉంటాయి. రవాణా మార్గాల ప్రణాళికను మెరుగుపరచడానికి, ట్రాఫిక్‌ను అంచనా వేసేందుకు, తీరప్రాంత సరకు రవాణాను అంతర్గత జలమార్గాలతో అనుసంధానించడానికి రెండు సంవత్సరాలకు ఒకసారి జాతీయ తీరప్రాంత, అంతర్గత జలరవాణా వ్యూహాత్మక ప్రణాళికను (క్లాజ్ 8) సవరించటాన్ని ఈ బిల్లు తప్పనిసరి చేస్తుంది. ఈ వ్యూహాత్మక దార్శనికత దేశ సముద్ర రంగంలో దీర్ఘకాలిక వృద్ధి, సుస్థిరతను నిర్ధారిస్తుంది.

ప్రస్తుతం ఉన్న వాస్తవ పరిస్థితుల దృష్ట్యా బిల్లు సమర్థత, భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న ఫ్రేమ్‌వర్క్‌గా దాని పాత్ర గురించి కేంద్ర ఓడరేవులు, సరకు రవాణా, జలమార్గాల మంత్రి శ్రీ సర్బానంద సోనోవాల్ మాట్లాడుతూ.. "కొత్త తీరప్రాంత సరకు రవాణా బిల్లు తీరప్రాంత వాణిజ్య నిబంధనలను ఆధునీకరించి క్రమబద్ధీకరిస్తుంది. వ్యాపార సరకు రవాణా చట్టం- 1958(మర్చంట్ షిప్పింగ్)లోని లోటుపాట్లను తీర్చుతుంది. నౌకల అనుమతులపై మాత్రమే దృష్టి సారించిన దాని పూర్వ చట్టాల మాదిరిగా కాకుండా ఒక దేశంలో వస్తు, మానవ రవాణాను విదేశీ సంస్థ చేపట్టే విషయంలో ఉన్న అంతర్జాతీయ నిబంధనలకు(క్యాబోటేజ్ పద్ధతులు) అనుగుణంగా ముందుచూపుతో కూడిన సమగ్ర ఫ్రేమ్‌వర్క్‌ను అందిస్తుంది. ఇది ప్రక్రియలను సరళతరం చేసి వృద్ధిని ప్రోత్సహిస్తుంది. తీరప్రాంత సరకు రవాణాను భారత ఆధునిక రవాణా నెట్‌వర్క్‌తో ఏకీకృతం చేస్తుంది.

# సభా కార్యకలాపాలపై తప్పుడు వ్యాఖ్యలు చేయడం 'అత్యంత దురదృష్టకరం'

**- సోనియా గాంధీని మందలించిన లోక్‌సభ స్పీకర్ ఓమ్ బిర్లా**

న్యూఢిల్లీ ఏప్రిల్ 4 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: వక్ఫ్ (సవరణ) బిల్లును 'దుందుడుకు ధోరణితో ఆమోదించుకున్నారు' అని వ్యాఖ్యానించినందుకు కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీని లోక్‌సభ స్పీకర్ ఓమ్ బిర్లా శుక్రవారం మందలించారు. సభా కార్యకలాపాలపై ఒక సీనియర్ సభ్యురాలు తప్పుడు వ్యాఖ్యలు చేయడం 'అత్యంత దురదృష్టకరం' అని, పార్లమెంటరీ ప్రజాస్వామ్య గౌరవానికి భంగకరం అని ఓమ్ బిర్లా అన్నారు. పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు ఈ అంశాన్ని లేవనెత్తి దీనిపై రూలింగ్ ఇవ్వవలసిందిగా స్పీకర్‌ను కోరిన తరువాత ఓమ్ బిర్లా రాజ్యసభ సభ్యురాలైన సోనియా గాంధీ పేరు ప్రస్తావించకుండా ఆమె వ్యాఖ్యలను తీవ్రంగా ఆక్షేపించారు. గురువారం ఢిల్లీలో సంవిధాన్ సదన్‌లో కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో సోనియా ప్రసంగిస్తూ, 'బుధవారం వక్ఫ్ సవరణ బిల్లు 2024ను ల[illegible] ఆమోదించారు. గురువారం అది రాజ్యసభలో ప్రస్తావనకు రానున్నది. బిల్లును దుందుడుకు ధోరణితో ఆమోదించారు. మన పార్టీ వైఖరి సుస్పష్టం. బిల్లుతో రాజ్యాంగంపైనే దాడి చేయడమే అవుతోంది. మన సమాజాన్ని శాశ్వతంగా విభజిత స్థితిలో ఉంచేందుకు బిజెపి వ్యూహంలో అది భాగం' అని విమర్శించారు. ఈ విషయమై రూలింగ్ ఇవ్వాలని రిజిజు విజ్ఞప్తి చేయడంతో ఓమ్ బిర్లా మాట్లాడుతూ, ఈ సభలో సభ్యురాలు కాని, రెండవ సభలో ప్రస్తుతం సభ్యురాలు అయిన కాంగ్రెస్ సీనియర్ సభ్యురాలు ఒకరు వక్ఫ్ (సవరణ) బిల్లును దుందుడుకు ధోరణితో ఆమోదించుకున్నారని పార్లమెంట్ భవన సముదాయంలో వ్యాఖ్యానించారని తెలిపారు.వక్ఫ్ (సవరణ) బిల్లుపై దిగువ సభలో 13 గంటల 53 నిమిషాల సేపు చర్చ జరిగిందని, వివిధ పార్టీలకు చెందిన పలువురు సభ్యులు చర్చలో పాల్గొన్నారని ఓమ్ బిర్లా గుర్తు చేశారు. 'బిల్లుపై మూడు సార్లు వోటింగ్ జరిగింది. సభ నిబంధనావళి ప్రకారం అది ఆమోదం పొందింది. సభ రాత్రి బాగా పొద్దుపోయేంత వరకు సమావేశమై, సుదీర్ఘ చర్చ అనంతరం బిల్లును ఆమోదించినప్పటికీ ఒక సీనియర్ సభ్యురాలు సభా కార్యకలాపాలపై తప్పుడు వ్యాఖ్యలు చేయడం అందుకే అత్యంత దురదృష్టకరం. అది సముచితం కాదు' అని ఓమ్ బిర్లా పేర్కొన్నారు. 'అది పార్లమెంటరీ ప్రజాస్వామ్య గౌరవానికి విరుద్ధంగా ఉంది' అని ఓమ్ బిర్లా అన్నారు.

# ఎర్లీ బర్డ్ పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

**- కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జగన్**



హైదరాబాద్, ఏప్రిల్ 4:2025-2026 సంవత్సరానికి సంబంధించి ముందస్తు ఆస్తి పన్ను చెల్లించి ఎర్లీ బర్డ్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని జీహెచ్ఎంసీ కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ డి.జగన్ కోరారు. శుక్రవారం సర్కిల్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. గృహస్తులు ప్రస్తుత సంవత్సరానికి సంబంధించి ఆస్తి పన్ను 5 శాతం రాయితీతో ముందస్తుగా చెల్లించే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించిందని తెలిపారు. దీన్ని సద్వినియోగం చేసుకొని తమ గృహ, వాణిజ్య ప్రాంతాలకు సంబంధించిన ఆస్తి పన్ను ముందస్తుగా చెల్లించాలని కోరారు. ఈనెల 1వ తేదీ నుంచి ఎర్లీ బర్డ్ పథకం ప్రారంభమైందని, ఈనెల 30 వరకు మాత్రమే ముందస్తు పన్ను చెల్లించే అవకాశం ఉంటుందని తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎర్లీ బర్డ్ పథకానికి కాప్రా సర్కిల్లో స్పందన బాగానే లభిస్తోంది. ఈనెల 1 న ఈ పథకం ప్రారంభం కాగా, శుక్రవారం వరకు(నాలుగు రోజుల్లోనే) రూ.1.98 కోట్లు (ఎర్లీ బర్డ్)ముందస్తు ఆస్తి పన్ను చెల్లింపులు జరిగినట్టు అధికారులు తెలిపారు. గత ఏడాది(2024-2025) ఏప్రిల్ నెలలో ఎర్లీ బర్డ్ పథకం కింద ?27.79కోట్ల ఆస్తి పన్ను వసూలు అయిందని, ఈ ఏడాది (2025-2026) ఎర్లీ బర్డ్ పథకం టార్గెట్ రూ.34 కోట్లుగా జీహెచ్ఎంసీ ఉన్నతాధికారులు నిర్దేశించినట్లు, దీన్ని తప్పక సాధిస్తామని సర్కిల్ డీ సీ ధీమా వ్యక్తం చేశారు.

# రైతులకు అన్ని రంగాల్లో రిజర్వేషన్లు కల్పించాలి

కరీంనగర్, ఏప్రిల4: రైతులకు అన్ని రంగాల్లో రిజర్వేషన్లు కల్పించాలని రైతు ప్రజా సంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన శుక్రవారం మాట్లాడారు.

దేశానికి అన్నం పెడుతున్న రైతన్నలకు గుర్తింపు దక్కడం లేదని సుప్రీం కోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ ఓ కార్యక్రమంలో వ్యక్తం చేసిన అభిప్రాయాల కనుగుణంగా జాతీయ స్థాయిలో త్వరలో హైదరాబాద్లో రైతు సంఘాల నేతలు, మేధావులతో సదస్సు నిర్వహిస్తామని చెప్పారు. ఆ సదస్సులో కార్యాచరణ ప్రణాళిక ప్రకటిస్తామని వెల్లడించారు.

పారిశ్రామికరణ పెరిగి వ్యవసాయం అంటరాని వృత్తిగా మారడం, రైతులను చిన్నచూపు చూడటం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. తాము చేపట్టబోయే ఉద్యమ పంథా దేశ వ్యాప్తంగా రాజకీయాల్లో పెను ప్రకంపనలు సృష్టించబోతోందని రామారావు విశ్వాసం వ్యక్తం చేశారు.